జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 351 విశాఖపట్నం శుక్రవారం 18 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## గంగవరం పోర్ట్ దగ్గర టెన్షన్.. టెన్షన్..

### కార్మిక సంఘాల బంద్‌కు రాజకీయ పార్టీల మద్దతు..



విశాఖపట్నం: విశాఖపట్నంలోని గంగవరం పోర్ట్ బంద్‌కు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో పోర్ట్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. గంగవరం పోర్ట్ మెయిన్ గేటుకు 100 మీటర్ల దూరంలో అదనంగా భారీ గేటు ఏర్పాటు చేసి.. ఇరువైపులా భారీ ఇనుప కంచే ఏర్పాటు చేశారు. తమకు వేతనాల పెంచాలని, యాజమాన్యం వేధింపులు ఆపాలని 45 రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నారు. యాజమాన్యం స్పందించకపోవడంతో పోర్ట్ బంద్‌కు పిలుపునిచ్చాయి అఖిలపక్ష కార్మిక సంఘాలు.దీంతో విశాఖ గంగవరం పోర్ట్ దగ్గర టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులు ఇనుప కంచెను దాటుకుని వెళ్లేందుకు యత్నం చేశారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. వేతనాలు పెంచాలి, వేధింపులు ఆపాలంటూ కార్మికులు ఈ సందర్భంగా నినాదాలు చేశారురు. దీంతో పలువురు ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. గంగవరం పోర్ట్ బంద్‌కు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపునకు రాజకీయ పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. దీంతో గంగవరం పోర్టు దగ్గర ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

## సూపర్ స్పెషాలిటీ నిర్వహణ అట్టర్ ఫ్లాప్

### రోగుల పాట్లు వర్ణనాతీతం!



అనంతపురం : అనంతపురం నగర శివారులో నిర్వహిస్తున్న సూపర్ స్పెషాలిటీ– ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పట్టించు కునే నాథుడే లేక ఇష్టరాజ్యంగా కొనసాగుతోంది. అయ్యో ఇదేమి విడ్డూరం అనే పరిస్థితి నెలకొంది. పట్టించుకోవాల్సిన అధికారులు నిద్ర వస్తాలో ఉండడంతో కనీసం వసతులు లేకుండా నెట్టుకొచ్చే దుస్థితి దాపురించింది. దీనికి కారణం ఎవరు అనే ప్రశ్న కేవలం ప్రశ్న గానే మిగిలిపోతుంది. దీనికి సమాధానం చెప్పే అధికారులు కూడా కరవైన దుర్భర స్థితి. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో అనంతపురం నగర శివారులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వసతులు పూర్తిగా కనుమరుగవు తున్నాయి.కనీసం ఏసీలు కూడా పనిచేయని దౌర్భాగ్య పరిస్థితిలో ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతోంది. అంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేశామని డబ్బాలు కొట్టుకున్న ప్రభుత్వ పనితీరు ప్రస్తుతం జరుగు తున్న అంశానికి సంబంధించి పూర్తి భిన్నంగా మారిపోయింది. ప్రతివారం 12 వరకు ఆపరేషన్లను చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతోంది. ఆపరేషన్ థియేటర్లో కనీస వసతులు లేకపోవడంతో అక్కడ ఆపరేషన్లను పూర్తిగా నిలిపివేశారు. అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోవడం లేదంటూ.. అక్కడ ఉన్న సిబ్బంది వైద్యులు వాపోతున్నారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ప్రస్తుతం దానిని అలా కొనసాగించేస్తున్నారు.

**పర్యవేక్షణ లోపం..**

ప్రభుత్వ వైద్యశాలలు ఆసుపత్రులు అధికారుల పర్యవేక్షణతోనే పూర్తిస్థాయిలో సక్రమంగా కొనసాగుతాయి ఇక్కడ కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది పర్యవేక్షణ లేకపోవడంతో అడిగే వారు లేక ఎటు– చూసినా నిర్లక్ష్యం తాండవిస్తోంది. **(మిగతా 2లో..)**



### పోర్టులు, హార్బర్ల నిర్మాణ పనులపై జగన్ సమీక్ష


గుంటూరు: పోర్టులు, హార్బర్ల నిర్మాణ పనులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు.ఈ సమావేశానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ వల్లే పదవుల్లో మోదీ, అమిత్ షా : మల్లికార్జున ఖర్గే




ఢిల్లీ: ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడిన ఘనత కాంగ్రెస్‌దేనని, దాంతోనే నరేంద్రమోదీ, అమిత్‌షా వంటి వ్యక్తులు ప్రధాని, హోంమంత్రి పదవులను చేపట్టగలిగారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో గురించి మాట్లాడుతుంటే.. మోదీ భారత్ తోడో అని నమ్ముతున్నారన్నారు. మణిపూర్ హింసాత్మకంగా మారి మూడు నెలలవుతున్నా ప్రధాని పర్యటించలేని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత 70 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని మోదీ చాలాసార్లు విమర్శించారన్నారు.మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి. వీపీసింగ్, హెడీ దేవేగౌడ, ఐకే గుజ్రాల్ ప్రధానులుగా పని చేశారన్నారు. తాము ప్రజాస్వామ్యాన్ని రక్షించామని, రాజ్యాంగాన్ని రక్షించామని, మోదీ ప్రధాని కావడానికి ఇదే కారణమన్నారు. అమిత్ షా కూడా కేంద్ర హోంమంత్రి అయ్యారని.. లేకపోతే ఇద్దరూ గుజరాత్‌లో ఉండిపోయేవారన్నారు. వ్యక్తి అహంకారం ఎప్పుడూ ప్రమాదకరమేనన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది ఎర్రకోటపై జెండా ఎగురవేస్తానని మరోసారి మోదీ ప్రగల్భాలు పలికారని విమర్శించారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ గురించి ప్రధాని మాట్లాడుతున్నారన్న ఖర్గే.. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ త్యాగాలు చేశారన్నారు.

## సీఎం జగన్‌కు చంద్రబాబు అల్టిమేటం..



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అల్టిమేటం జారీ చేశారు. 24 గంటల్లో జేపీ వెంచర్‌పై ముఖ్యమంత్రి జగన్ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలమూరు మండలం జొన్నాడలో ఇసుక కొండలను చంద్రబాబు పరిశీలించారు. "ఇసుక మేటలు వద్ద చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్. 10 వేల టన్నులు ఇసుక వెళు తుంది. ఏడాది రూ. 228 కోట్లు. జేపీ వెంచర్స్ ఎక్కడ ఉంది. దోపీడీకి నిదర్శనం ఇదే. గోదావరిలో ఒకప్పుడు మత్స్యకారులు ఇసుక తవ్వేవారు. 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు. టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చాం. 24 గంటల్లో జేపీ వెంచర్‌పై ముఖ్యమంత్రి జగన్ సమాదానం చెప్పాలి.

## విశాఖిలో భూమాయ...



విశాఖపట్టణం, ఆగస్టు 17, :భూగోళంలో భూమి ఉన్న చోట కబ్జాలు తప్పవు.రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్పదు.దందాలు తప్పవు.గొడవలు తప్పవు.పరిస్థితి చెయ్యి దాటితే రక్తపాతమూ జరుగుతుంది.రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తలలో సగం మందికి పైగా రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉన్న సంగతి బహిరంగ రహస్యం.గతంలో రాజకీయ నాయకులు,వ్యాపారులు వేరుగా కనివించేవారు.ఇవ్వుడు రాజకీయం,వ్యాపారం,నేరాలు మిశ్రమంగా కొనసాగుతున్నవి. అక్రమంగా,వేగంగా ధనార్జనకు గాను ఉన్న మార్గాలలో రియల్ ఎస్టేట్ రంగమే శ్రేయస్కరంగా భావిస్తుంటారు.ఈ రంగంలో ఇబ్బడి ముబ్బడిగా డబ్బు పోగు చేసుకుంటున్న వారిలో 'భూ దాహం' అపరిమితం. అనంతం.దసపల్లా భూముల్లో డెవలపర్‌కు 70 శాతం, యాజమానికి 30 శాతం చొప్పున జరిగిన అగ్రిమెంట్‌పై ప్రశ్నించే మీడియా.. కూర్మన్నపాలెంలో జరిగిన 99:1 అగ్రిమెంట్‌ను ఎందుకు ప్రశ్నించదు?" అని కూర్మన్నపాలెంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు.ఇది ఏడాది కిందటి మాట. "ఇతరుల గురించి మాట్లాడేముందు దసపల్లా భూముల విషయంలో మొదట తనకు అంటిన మురికిని కడుక్కోవాలి" అని ఎంపీ సత్యనారాయణ విజయసాయిపై కౌంటర్ వేశారు.అధికారపార్టీకి చెందిన ఇద్దరు ఎంపీల మధ్య జరుగుతున్న భూ కుంభకోణాలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడవేస్తున్నవి. వైసీపీ ఎంపీలే విశాఖలో భూదందాలకు పాల్పడుతున్నారంటూ విపక్షాలు ఆందోళనలు మూడేళ్ళుగా ఆందోళన చేస్తున్నవి. టీడీపీ హయంలో' లులు (గ్రూపు'కు కేటాయించిన భూములను కూడా విజయసాయిరెడ్డి తన వారికే ఇప్పించారని గతంలో టీడీపీ,జనసేన పార్టీలు ఆరోపించాయి. . విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి విశాఖ భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. వివాదస్పద భూముల సెటిల్మెంట్లు ఎక్కువయ్యాయి.ఈ నేపథ్యంలో భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా జరుగుతున్నవి. దసపల్లాకు చెందిన 1196, 1197, 1027, 1028 సర్వే నెంబర్లను 2001లో నిశిద్ధ భూముల జాబితా (22ఏ)లో ఉన్నవి. 60 ఎకరాలలో 40 ఎకరాలను వీఎంఆర్‌డీఏ, నౌకాదళం, జీవీఎంసీ అవసరాలకు తీసుకున్నాయి.మరో 5 ఎకరాలను ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర అవసరాలకు కేటాయించారు. ప్రస్తుతం 15 ఎకరాల భూమి వివాదంలో ఉన్నది.ఈ 15 ఎకరాల భూమి తమకే చెందుతుందని కమలాదేవి వారసులు కోర్టులో సవాల్ చేశారు. హైకోర్టులో వారికి తీర్పు అనుకూలంగా వచ్చింది.ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం 2014లో సుప్రీంకోర్టుకి వెళ్లినా రాణి కుటుంబీకులకే అనుకూలంగా తీర్పు వచ్చింది.ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె, అల్లుడుకు చెందిన కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకునేందుకే నిషిద్ధ జాబితా నుంచి తొలగించారని ప్రతిపక్షాలు ఆరోపించాయి.


ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV NEWS IS RIGHT

# బెజవాడలో ముగ్గురు పేర్లు ఖరారు...

విజయవాడ, ఆగస్టు 17,:విజయవాడలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించేశారు. ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు దేవినేని అవినాష్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో ఎవరికి టిక్కెట్ దక్కుతుందో, ఎవరి అదృష్టం మారిపోతుందోననే ఆందోళన వైసీపీ నాయకులందరిలో ఉంది. సర్వే ఫలితాలు, సమీక్షలు, గడపగడప పర్యటనలు, నాలుగైదు సర్వేల్లో అభ్యర్థుల జాతకాలు పరిశీలించిన తర్వాత కానీ క్లారిటీ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అయితే విజయవాడలో పోటీ చేసే ముగ్గురు అభ్యర్థుల పేర్లను మాత్రం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. విజయవాడ తూర్పులో దేవినేని అవినాష్, విజయవాడ సెంట్రల్‌లో మల్లాది విష్ణు, విజయవాడ పశ్చిమం నుంచి వెలంపల్లి శ్రీనివాస్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.గత కొద్ది నెలలుగా విజయవాడ సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. వెల్లంపల్లి, మల్లాది విష్ణుల స్థానంలో ఇతరుల్ని బరిలో దింపుతారని పార్టీతో పాటు బెజవాడ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. అనూహ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలిద్దరి పేర్లు సజ్జల నోటి వెంట రావడంతో అంతా అవాక్కయ్యారు. ఇది సిఎం నిర్ణయమా, సజ్జల యథాలాపంగా అన్నారో తెలీక తలలు పట్టుకుంటున్నారు.విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో తనకు టిక్కెట్ ఇవ్వకపోతే తాను సూచించిన వారికి టిక్కెట్ ఇవ్వాలని వెల్లంపల్లి కోరినట్టు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో వెల్లంపల్లి అనుచరులుగా ఉన్న వారు కూడా ఎమ్మెల్యే పదవిపై గంపెడాశలు పెట్టుకున్నారు. ఇప్పుడు మళ్లీ వారినే గెలిపించాలని సజ్జల చెప్పడంతో అంతా ఉసూరుమంటున్నారు.రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు, అల్లర్లు, సంక్షోభాలను సృష్టించడం ద్వారా అధికారం పొందాలని చంద్రబాబు దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. చంద్రబాబు మొదట పులివెందులలో గొడవలు సృష్టించేందుకు ట్రైచేశారని, కుదరకపోవడంతో పుంగనూరులో టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు.రూట్ మ్యాప్ మార్చి గొడవలకు దిగారన్నారు. చివరకు పోలీసులపైనే దాడి చేశారని పోలీసులు చాలా సంయమనం పాటించడం వల్ల చంద్రబాబు ఆలోచన అమలు కాలేదన్నారు.పుంగనూరులో చంద్రబాబు వ్యవహరించిన తీరు సభ్యసమాజంలో బాధ్యత కలిగిన ఒక మనిషి కూడా వ్యవహరించడని, నేరప్రవృత్తి కలిగిన సినిమా విలన్ మాత్రమే అలా చేయగలడన్నారు. చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన చేయొచ్చని దానిని కాదనడం లేదని ప్రజలను రెచ్చగొట్టి హింసయుత సంఘటనలు జరిగేలా ఆలోచన చేయడాన్ని అందరూ వ్యతిరేకించాలన్నారు.వైయస్సార్ సిపి రిజెక్ట్ చేసిన వారిని తనతో తిప్పుకుని తానేదో విజయం సాధించానని గొప్పలు పోతుంటాడని ఎద్దేవా చేశారు. ప్రజలకు జ్ఞాపక శక్తి ఉండదని చంద్రబాబుకు అపారమైన నమ్మకమని తాము వదిలేసిన చెత్తను పోగేసుకుని తన విజయంగా చంద్రబాబు చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పదిమందితో కలసి ఎన్నికలకు వెళ్ళి ప్రజలలో అయోమయం సృష్టించి అధికారం పొందాలనే ఆలోచన చేస్తున్నాడన్నారు.పవన్ సీఎం సీటు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానంటున్నాడని, ఆయన ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తాడో ధైర్యంగా ప్రకటించడగలడా అన్నారు. తన కుమారుడు లోకేష్ వల్ల కానందునే తాను పవన్ కల్యాణ్ కు మద్దతిస్తున్నాని చంద్రబాబైనా చెప్పాలన్నారు. పవన్ కల్యాణ్ ఏం చేస్తాడో ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని కోరారు. చంద్రబాబైనా...పవన్ కల్యాణ్ అయినా రాజకీయాల్లో సీరియస్ గా చిత్తశుద్ధితో ఉండాలనే కోరుకుంటున్నామని అన్నారు. పవన్ కల్యాణ్ పార్టీకి 175 నియోజకవర్గాలలో అభ్యర్దులే లేరన్నారు.

# సూపర్ స్పెషాలిటీ నిర్వహణ అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అడిగే వారు లేకపోవడంతో అదే తంతు కొనసాగుతోంది. అధికార యంత్రాంగం పూర్తిగా కళ్ళు మూసుకుని వ్యవహారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారి కనీసం చుట్టపు చూపుగా కూడా రాకపోవడంతో అక్కడ వ్యవహారం అత్యంత లోపాయికారిగా కొనసాగుతోంది.

**పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రావస్థలో..**

సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రికి సంబంధించి నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించే అధికారులు అత్యంత దయనీయంగా దౌర్భాగ్యంగా విధులు నిర్వహిస్తుండడంతో అక్కడ పర్యవేక్షణ లోపం పెద్ద ఎత్తున కనిపిస్తోంది. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి ఆసుపత్రిని అందుబాటు-లోకి తేవాల్సిన అధికారులు కనీస వసతులు కూడా మృగ్యమవుతున్న నేపథ్యంలో వాటిని పట్టించుకోకుండా ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ పాపం తమది కాదంటూ ఎవరికి వారు చేతులు దులుపుకుంటు-న్నారు. నిధులు మిగిల్చి వాటిని దోచేయాలని కుంచిత బుద్ధితో ఇలాంటి వ్యవహారం చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి విధులలో అలసత్వం కారణంగా అక్కడికి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కేవలం డబ్బాలు కొట్టు-కునే కి తప్ప ప్రజలకు ఉపయోగకరంగా వ్యవహరించాల్సిన వారు కరువయ్యారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పట్టించుకోండి అయ్యా..**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి సంబంధిత అధికారులు మొద్దు నిద్రను వీడి ప్రత్యేక చొరవతో ఆసుపత్రిని గాడిలోకి తీసుకురావాలంటూ పలువురు ప్రజలు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రోగులు అక్కడికి వస్తున్న నేపథ్యంలో వారికి అన్ని వసుతులతో కూడిన వైద్య సేవలను అందుబాటు-లోకి తీసుకురావాల్సిన బాధ్యతను ఉన్నతాధికారులు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆజాధిక అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బివిరాజు పార్కులో గురువారం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, ప్రజల చేత దేశభక్తిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని చాటుకునేందుకు ఆజాధిక అమృతోత్సవ్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఎందరో త్యాగధనుల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, అందుకే వీరుల చరిత్రలను యువత ఆదర్శంగా తీసుకుని సమ సమాజానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఇఇ త్రినాధ రావు, చెరుకువాడ రంగసాయి, కట్రెడ్డి సీతారామయ్య, కోమటి రాంబాబు,నామన మహేష్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గోకవరం అచ్చియ్యపేటలో అగ్నిప్రమాదం



గోకవరం ఆగస్టు 17 ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని స్థానిక అచ్చంపేటలో బుధవారం అర్ధరాత్రి పెద్దకాపు సత్యవతి కి చెందిన రెండు పోర్షన్ల పెంకుటిల్లు గ్యాస్ లీకే అగ్నికి ఆహుతి అయింది. చుట్టుపక్కల వారు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో పాటు మంటలను అదుపు చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. అగ్ని ప్రమాద సమయంలో ఇంట్లోని బట్టలు నిత్యవసర వస్తువులు అన్ని కాలి బూడిద కావడంతో వికలాంగుడైన కొడుకు కోడలు తో పాటు రెండు కుటుంబాలు రోడ్డునపడిన పద్దాయని స్థానికులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వైయస్సార్ వైయస్సార్ పార్టీ నాయకులతో కలిసి గురువారం సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించడంతోపాటు ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వైయస్సార్ పార్టీ తరపున బాధిత కుటుంబాలకు బియ్యం కూరగాయలను అందజేశామన్నారు. రెవిన్యూ అధికారులు బాధితు కుటుంబానికి తక్షణసాయంగా 20 కేజీల బియ్యం కందిపప్పును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, మంగరాతి దుర్గ శ్రీనివాస్, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నరసయ్య, బిజ్జి రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధాన్ని ఎప్పుడు అమల్లోకి తీసుకు వస్తారో చెప్పగలరా







నూజివీడు, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: వైసిపి తన మేనిఫెస్టోలో ప్రస్తావించిన మద్యపాన నిషేధాన్ని ఎప్పుడు అమల్లోకి తీసుకు వస్తారో చెప్పగలరా అంటూ నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మీర్జాపురం గ్రామంలో గురువారం సాయంత్రం మహాశక్తి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జగన్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఎలా విస్మరించారో గ్రామస్తులకు వివరిస్తూ, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గ్రామస్తులకు తెలియజేస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలుపరుస్తానన్న జగన్ రెడ్డి మరో పాతిక సంవత్సరాలు మద్యపాన నిషేధం మాట ఎత్తకుండా మద్యంపై వచ్చే ఆదాయాన్ని తనకా పెట్టారన్నారు. ఈ పరిస్థితుల్లో మద్యపాన నిషేధాన్ని అమలు చేయగలరా అంటూ ముద్దరబోయిన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ఓటీఎస్ కింద అక్కా చెల్లెమ్మలకు ఇల్లు పట్టాలు ఇస్తానని బ్యాంకుల్లో రుణాలు అందించేలా ఆ పట్టాలు ఉంటాయన్న జగన్ రెడ్డి ఇప్పటివరకు ఎంతోమందికి లబ్ధి చేకూర్చారో చెప్పాలన్నారు. జగనన్న కాలనీలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా పేద మహిళలను సొంత ఇంటి వారిని చేస్తానన్న జగన్ రెడ్డి అనంతరం 1,80,000 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడమే కాకుండా లబ్ధిదారులను అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. గృహ నిర్మాణానికి ఇచ్చిన 1,80,000 రూపాయల్లో రాష్ట్ర వాటా రూపాయి కూడా లేదని, పేరు మాత్రం జగన్ రెడ్డిదన్నారు. ఆసరా సున్నా వడ్డీ అమలులో పక్షపాత వైఖరి కొనసాగిందన్నారు. దాదాపుగా 30 శాతం మందికి సున్నా వడ్డీ వర్తించలేదు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని దిశ చట్టం అమలు చేస్తున్నానని చెప్తున్నా మహిళలపై దాడులు, మహిళలు అదృశ్యమైన సంఘటనలు ఎందుకు పెరుగుతున్నాయన్నారు. మహిళా భద్రత, మద్య నిషేధాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సంవత్సరానికి 18,000 రూపాయలు, తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి చిన్నారికి 15,000 రూపాయలు, యువగళం నిధి కింద నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం గ్రామ సర్పంచ్ గోళ్ళ పద్మ, గ్రామపార్టీ అధ్యక్షులు గోళ్ళ భాస్కరరావు, నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, పర్వతనేని పుష్పలత, గొల్ల దుర్గాదేవి, గౌరీశ్రీ, సీనియర్ నాయకులు గోళ్ళ విజయరాజు, కన్నికంటి శ్రీనివాసరావు, గోళ్ళ చిన్ని, యనమదల సత్యనారాయణ, జగ్గవరపు వెంకటరెడ్డి, మాజీ ఎస్‌సి సెల్ అద్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్(నాని), లంజల సాయి, అట్లూరి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ నాయకులు జొన్నలగడ్డ శివశంకర్, నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పార్టీ మీటింగ్లకు పోలీసు అనుమతి తప్పనిసరి: డీఎస్పీ యశ్వంత్

తిరుపతి జిల్లా, పాకాల మండలం ఆగస్టు 17 (ప్రజాపాలన న్యూస్) పాకాల మండలంలో డీఎస్పీ యశ్వంత్ స్థానిక పాకాల పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసారు. ఎలక్షన్స్ రాబోతున్న నేపథ్యంలో పాకాల మండలంలోని పార్టీ నాయకుల్ని, కార్యకర్తలని పిలిపించి చట్టపరమైన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే లాగ ఎటువంటి కార్యకలాపాలు చేయకూడదని పార్టీ మీటింగ్ ఏవైనా పెట్టుకోవాలనుకున్నప్పుడు పోలీస్ స్టేషన్ నందు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అనుమతి తీసుకోకుండా ఎటువంటి కార్యకలాపాలు మీటింగులు జరిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి యశ్వంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ యశ్వంత్ సిఐ ఓబులేసు పోలీసు సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రావలసిని పథకాలను వెంటనే అములు చేయాలి: ఎస్ఎఫ్ఐ




గుడివాడ : విద్యారంగ అభివృద్ధికై, విద్యార్థులకు ప్రభుత్వం నుండి రావలసిన మౌలిక వసతులు, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను అమలు చేయనివ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యార్థి ఎస్ఎఫ్ఐ కమిటి సభ్యుడు ఎస్.సమీర్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ యాత్రలో భాగంగా స్థానికి ఏలూరురోడ్డులోని రిషి కాళాశాల వద్ద విద్యార్థులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా సమీర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 107,108లను రద్దు చేయాలని, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని, నాడు -నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకలు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ఆనందేశ్వరస్వామి దేవస్థానంలో చోరి



గుడివాడ : స్థానిక బేతవోలులోని శ్రీ ఆనందేశ్వరస్వామి వారి దేవస్థానంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. సీసీ కెమెరాలను పక్కకు నెట్టిన దుండగులు దేవస్థాన ప్రాంగణంలోని హుండీని పగలగొట్టి డబ్బును దొంగిలిచారు. గురువారం బోతవోలులోని చోరి జరిగిన దేవస్థానంలో గుడివాడ డియస్‌పి శ్రీకాంత్ తన సిబ్బందితో పరిశీలించారు. మచిలీపట్నం నుండి ఫోరెన్సిక్ బందం ఆధారలు సేకరించే పనిలో నిమగ్నమయారు. ఈ సందర్బంగా డియస్‌పి శ్రీకాంత్ మాట్లాడుతూ దేవస్థానంలోని స్వామివారి గర్భాలయ తలుపులను గుర్తు తెలియాని దుండుగులు గుణపాలతో తెరిచేందుకు విఫల యత్నం చెందారన్నారు. ఉదయం దేవస్థానానికి వచ్చిన అర్చకులు దేవస్థానంలో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. హుండీలో నగదు దోచుకోవడంతో పాటు సిసి కెమెరాల హర్డ్ డిస్క్ దొంగలు ఎత్తుకు వెళ్ళినట్లు దేవదాయ శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలిపారు.

# ప్రధాని మోడికి కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మ సభ్యులు



గుడివాడ : భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా విశ్వకర్మ యోజన విభాగం ఆధ్వర్యంలో విశ్వకర్మ సమాజం జిల్లా కన్వీనియర్ గానుగుల రాజా అధ్వర్యంలో గురువారం ప్రధాని మోడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా గానుగుల రాజా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక విశ్వకర్మల కోసం ఆలోచించే ప్రభుత్వం మోదీజీ ప్రభుత్వమన్నారు. ఈ ఆగస్ట్15న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ప్రకటించడం వెనువెంటనే ఆగస్ట్ 16న క్యాబినెట్ ఆమోదించడం శుభపరిణామన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థిక 13వేల కోట్ల రూపాయలు కేటాయించారు. వారసత్వంగా 18 రకాల సాంప్రదాయ వృత్తులకు మొదటి విడతలో అవకాశం దక్కుతుందన్నారు. విశ్వకర్మ సభ్యులకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందన్నారు, విశ్వకర్మలు చేతివృత్తులు బిసి,ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారందరి భారత ప్రధాన నరేంద్రమోదీకి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విశ్వకర్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాడి కేసులో ఐదు సంవత్సరాలు జైలు శిక్ష

గోకవరం ఆగస్టు 17 ప్రజా పాలన: దాడి కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు గోకవరం ఎస్ఐ శివనాగు బాబు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోకవరం గ్రామానికి డ్రైవర్స్ కాలనీకి చెందిన బదిరెడ్డి దుర్గాప్రసాద్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన సింగవరపు యేసు ప్రసాద్ అనే వ్యక్తి బ్లేడుతో దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనపై 2018 వ సంవత్సరంలో గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత కోరుకొండ సీఐ ఉమామహేశ్వరరావు కేసును నమోదు చేసి దర్యాప్తు చేసి సింగవరపు యేసు ప్రసాదను రెమెండు కు . కేసు ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు నందు వాయిదాలు ముద్దాయి సింగవరపు ఏసుప్రసాద్ కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్ విధించారు.

## ఆదర్శనీయులు బసవా భాస్కరరావు



నూజివీడు, ఆగష్టు17, ప్రజాపాలన ప్రతినిధి: అందరికీ ఆదర్శనీయులుగా మాజీ మునిసిపల్ చైర్మన్ బసవా వైకుంఠ వెంకట భాస్కరరావు నిలిచినట్లు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలో గురువారం బసవా భాస్కరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ అందరివాడిగా ఖ్యాతి పొందిన బసవా భాస్కరరావు ముందు తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. రాజకీయాలలో ఓ కొత్త ఒరవడిని సృష్టించి, అదే తన వారసత్వంగా తీసుకువచ్చిన ఘనత బసవా వంశీకులకు దక్కుతుందన్నారు. తొలినాళ్ళ నుండి తమ కుటుంబంతో వెన్నంటి ఉండి, ప్రతి అడుగులోనూ తనకు తోడుగా ఉంటూ పట్టణ, నియోజకవర్గ అభివృద్ధిలో బసవా ముద్ర ఉన్నదన్నారు. సాయం కోరిన వారికి లేదనక, కార్మికుల పక్షాన నిలిచి అనేక సమస్యల పరిష్కారంలో బసవా ప్రముఖ పాత్ర వహించినట్లు తెలిపారు. నూజివీడు మున్సిపాలిటీ అంటే బసవా వైకుంఠ వెంకట భాస్కరరావు అనే రీతిగా పట్టణాన్ని పాలించిన ఘనత బసవా కుటుంబానికి దక్కుతుందన్నారు. బసవా భాస్కరరావు మున్సిపల్ చైర్మన్ గా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా, వారి సతీమణి రేవతి మున్సిపల్ చైర్ పర్సన్ గా సుదీర్ఘకాలం సేవలు అందించినట్లు తెలిపారు. నూజివీడు రాజకీయాలలో, సేవా కార్యక్రమాలలో బసవా వైకుంఠ వెంకట భాస్కరరావు లేని లోటు ఎప్పటికీ తీరనిదని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు తెలిపారు. వారి కుమారులు బసవా రామకృష్ణ, బసవా వినయ్, కుటుంబ సభ్యులందరూ బసవా భాస్కరరావు రీతిలో ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. బసవా యూత్ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి జై బసవా.. జోహార్ బసవా.. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బసవా దత్తు, బసవా మధు, తవిడిశెట్టి అశోక్, పిఎసిఎస్ అధ్యక్షులు పివి కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, 14వ వార్డు కౌన్సిలర్ రాంబాబు, 13వ వార్డు కౌన్సిలర్ సతీష్, బసవా భాస్కరరావు కుటుంబ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిజంలో ఉజ్వల భవిష్యత్తు ప్రజాస్వామ్యంలో మీడియా ఒక దర్పణం లాంటిది: జి .అనిత

### ఘనంగా ఏపీయూడబ్ల్యూ జే ఆవిర్భావ దినోత్సవం




విజయవాడ ప్రజా పాలన : ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా కు ఉజ్వల భవిష్యత్తు ఉందని, సమాజానికి అపారమైన జ్ఞానాన్ని అందిస్తూ సమాచారాన్ని ప్రసారం చేస్తూ ప్రజలను మేలుకొలుపుతున్నది మీడియా అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి ఆచార్య జి. అనిత పేర్కొన్నారు.గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 67 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు లోని మాజేటి గురవయ్య హై స్కూల్ లో మొక్కలు నాటి జర్నలిస్టులు ,విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, సేవ్ జర్నలిజంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఎస్ ఎన్ మీరా అధ్యక్షత వహించారు .సదస్సులో అనిత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మన చుట్టూ ఉన్న వివిధ సామాజిక, రాజకీయ ,ఆర్థిక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు వివరించే దర్పణమే మీడియానే కొనియాడారు .పౌర సంబంధాలను మెరుగుపరుచుకోవడం తోపాటు సమాజంలో నిర్మాణాత్మక పాత్ర మీడియా పోషిస్తుందన్నారు . ఏసి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ అమర్తలూరి గురువయ్య మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా వ్యాప్తి చెందుతున్న మీడియా పలు సవాళ్లు ఎదుర్కొంటూ సమాజానికి సమాచారాన్ని అందజేయడంలో ముందంజలో ఉందన్నారు. మాజేటి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం బోసు బాబు మాట్లాడుతూ జర్నలిజంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి భక్తవత్సరాలరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ 67 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఏకైక యూనియన్ ఏపీయూ డబ్ల్యూజేఅన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజం వైపు పయనించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సదస్సులు, సెమినార్లు, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు గిరిధర్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు కోశాధికారి ఫణీంద్రకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు, అశోక్, పి శ్రీనివాసరావు, ఎస్ కే యం డి షరీఫ్ ,శ్యామ్ నాయక్ ,కరీం , సుపార్న్, కార్తీక్, నాగూర్, అప్పారావు, వెంకయ్య, పవన్ నాయుడు, రఘురాం, శంకరరావు మాస్టర్, ఎం సుబ్బారావు, రత్తయ్య, పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తా..: కాపా



నూజివీడు, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: రానున్న మూడు రోజులలో తన నిర్ణయం ప్రకటిస్తానని నూజివీడు నియోజకవర్గ సీనియర్ టిడిపి నేత, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన టిడిపి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి జీవితంలో పడ్డ కష్టాలు, నష్టాలు గ్రామంలో ఉండి కళ్ళారా చూసిన మిత్రులు, ఆత్మబంధువులకు, కొద్దిమంది నేటితరం నాయకులకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. కష్టాలలో ఉండగా 2004 వ సంవత్సరం నుండి పార్టీని ఒంటి చేత్తో రక్షించిన కాపా శ్రీనివాసరావును స్థానిక పార్టీ ఇంచార్జి అవమానపరచడం దారుణమని నియోజకవర్గంలోని పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీ జెండా మోస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లను ఎదురు గాలిలో సైతం గెలిపించిన ఘనత కాపా శ్రీనివాసరావుకు దక్కుతుందన్నారు. పార్టీకి కట్టుబడి, కార్యకర్తలకు అండగా నిలిచి, కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న కాపా శ్రీనివాసరావును పార్టీ అధిష్టానం నిర్లక్ష్యం చేయడం దారుణమని, కాపా ఎలాంటి నిర్ణయం తీసుకున్న తామంతా మద్దతు పలికి, వారి వెంటే నడుస్తామని తెలిపారు. ముద్రబోయిన వెంకటేశ్వరరావు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి అయిన తరువాత ప్రతి మండలంలో దళిత నాయకులను, కాపా శ్రీనివాసరావు అభిమానులను కించపరుస్తూ, అవమానాలకు గురిచేసి, పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, నేడు ఈ ఆత్మీయ సమావేశానికి వేలాది మంది అభిమానులు తరలి వచ్చారని ఎందరిని సస్పెండ్ చేస్తారని నాయకులు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు సన్నాహక సమాచారం తెలుసుకున్న అధిష్టానం దశలవారీగా సమాలోచనలు చేసినట్లు తెలిపారు. ప్రతిసారి తనతో పయనించే వారిని అన్యాయం చేయడం, పార్టీ కోసం కష్టపడిన వారికి నిరాదరణ ఎదురు కావడం ఎంతో బాధ కలుగుతుందన్నారు. లోకల్ అభ్యర్థినే ఎన్నికల బరిలో నిలపాలని అన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి అభ్యర్థి కావాలనేదే అధిష్టానం అంతిమ నిర్ణయం అయితే, రెండు మూడుసార్లు సర్పంచ్ గా గెలుపొందిన నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, బీసీ సెల్ నేత నల్లిపోయిన వేణు లలో ఎవరికీ సీటు ఇచ్చినా తాను గెలిపించి తీసుకొస్తానని అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు రెండు పర్యాయాలు ఎందుకు ఓటమిపాలయ్యారో పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని బయట పెడతానని స్పష్టం చేశారు. కెపి రెడ్డయ్య కు ఎంపీగా మెజారిటీ, మరికొందరు యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎంపీటీసీలుగా, సర్పంచులుగా మెజారిటీ సాధించిన చరిత్ర నూజివీడు టిడిపికి ఉందన్నారు. ఇలాంటి వాతావరణంలో అదే సామాజిక వర్గానికి చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఎందుకు ఓటమిపాలు అవుతున్నారో అధిష్టానం, స్థానిక నాయకులు క్షేత్రస్థాయిలో విశ్లేషణ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 25 కోట్ల రూపాయల టర్నోవర్ లో ఉన్న తాను ఎవరికీ ఏ క్షణంలోనూ డబ్బు ఎగ్గొట్టే ఆలోచన లేదని, ఎగ్గొట్టలేదని స్పష్టం చేశారు. ఓ యువకుడిని అడ్డుపెట్టుకొని లేనిపోని ఆరోపణలు చేస్తే వాస్తవాలు కావని అన్నారు. అంత ఈజీగా ఈ విషయాన్ని వదిలేది లేదని, అమితుమీ తేల్చుకునేందుకు తాను సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలకు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ అండగా ఉన్నానని, ఉంటానని హామీ ఇచ్చారు. తన మంచితనం, మానవ సంబంధాలే వేలాదిమంది ఆత్మీయులను సంపాదించుకోగలిగినట్లు వివరించారు. మూడు రోజులు గడువు అడిగిన అధిష్టానం ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందో వేచి చూసి, తన అభిప్రాయం తెలియజేస్తానన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకి గ్యారంటీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 17: జగ్గంపేట శెట్టి బలిజి పేటలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం భవిష్యత్తుకు గ్యారంటీ ఇంటింటికి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గ్రామ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు టిడిపి నాయకులతో కలిసి శెట్టి బలిజి పేటలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రేపు రాబోయే రోజుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా చేసుకోవాలని ప్రతి ఒక్కర్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాతే పూర్ టు రిచ్, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత తాగునీటి కనెక్షన్, మహాశక్తి, యువగళం, బీసీలకు రక్షణ చట్టం పథకాలకు చంద్రబాబు రూపకల్పన చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలూ ముఖ్యమంత్రి జగన్ చేతిలో మోసపోయారని, వారందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే చంద్రబాబు ఆ ఆరు పథకాలను రూపొందించారన్నారు. మినీ మేనిఫెస్టో ప్రకటనకే వైసీపీ నాయకులు భయపడిపోతున్నారని, భవిష్యత్తులో మరిన్ని పథకాలు ప్రకటిస్తారని తెలిపారు. సంపదను సృష్టించి పేదలకు అందివ్వడంలో చంద్రబాబు నిష్ణాతులని, ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అందించి రాష్ట్రంలోని పేదలను ధనవంతులుగా తీర్చిదిద్దుతారన్నారు. దోచుకోవడమే తెలిసిన వైసీపీ నాయకులకు ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం లేదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసేంతవరకు యువత సైనికుల్లా పని చేయాలని కోరారు. దొంగ ఓట్లపై నిఘాపెట్టి.. తొలగించే దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధిలోకి తీసుకొచ్చిన చంద్రబాబును సీఎం, జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యే చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన జగన్.. క్యాన్సర్ వ్యాధిలాంటి వాడని విమర్శించారు. మన రాష్ట్రానికి రాజధాని ఏదని అడిగితే చెప్పుకోలేని దుస్థితికి వచ్చామన్నారు. మహిళలకు గుర్తింపునిచ్చి వారిని శక్తిగా తయారుచేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మహిళలకు డ్వాక్రా సంఘాల పేరుతో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి పురుషులతో సమానంగా ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా ఏటా మూడు సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటివి ఎంతో ఉపయోగపడతాయన్నారు. బాబు వస్తేనే జాబు వస్తుందని నిరుద్యోగులుభావిస్తున్నారన్నారు. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములకొండ జోగారావు, వైభోగుల కొండబాబు యాదవ్, రీసు రవణ, గొర్రెల వీరబాబు, చందక శంకర్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, వానశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం కన్వీనర్ల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా జెసిఎస్ జగనన్న సచివాలయ కన్వీనర్ల,గృహ సారథులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్రప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి భరత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెసియస్ నాలుగు మండలాల శిబిరాల వద్ద ఎమ్మెల్యే పర్వత సమక్షంలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ పరిశీలికులు కుడుపూడి భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని అధికారంలోకి తీసికొని రావడానికి జెసిఎస్ ఇంఛార్జీలు,సచివాలయం కన్వీనర్లు,గృహసారధులు కీలకంగా వ్యవహారించాలని కోరారు. ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మకంగా నియమించిన సచివాలయం కన్వీనర్లు, గృహసారధులే రానున్న ఎన్నికల్లో కీలకమని ప్రస్తావించారు. పార్టీ కార్యక్రమాలు అమలు చేయడంలో రాష్ట్రంలోనే మనం టాప్ టెన్లో ఉన్నామని, దీనికి కారణమైన నియోజకవర్గ వైసీపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి మరింత బలం చేకూర్చేలా కన్వీనర్లు,గృహసారధులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కళల చైర్మన్ కుడుపూడి సత్య శైలజ, నాలుగుమండలాల సర్పంచులు,ఎంపీటీసీలు,ఇతర ప్రజాప్రతినిధులు,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణను సత్కరించిన ఎన్జివో సభ్యులు



గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ స్వగృహంలో గురువారం ఏపి ఎన్జీవో నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా ఎపి.ఎన్జీవోస్ గుడివాడ తాలుక యూనిట్ అధ్యక్షా, కార్యదర్శులు షేక్ ఫరీద్‌బాషా, గోగులమూడి రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ అగష్టు 15న ఉత్తమ సేవ పురస్వారం అందుకున్న మురళీకృష్ణను ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ప్రజల మన్ననలు పొందే అధికారులకు పురస్కారాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు కె.మహేష్, వరప్రసాద్, కోటేశ్వరరావు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 18, ఆగస్టు 2023

# గుజరాత్ టు కశ్మీర్ వయా మణిపూర్ !

బీజేపీ అసాధారణ రాజకీయ ప్రయోగ కేంద్రాల్లో గుజరాత్, కశ్మీర్ తర్వాత మణిపూర్ చేరింది. ఎన్ని రకాల రాజకీయ విమర్శలను ఎదుర్కొన్నా గుజరాత్, కశ్మీర్‌లలో బీజేపీ తన రాజకీయ విధానాల ప్రకారం గణనీయ స్థాయిలో లాభపడింది. కానీ మణిపూర్ ప్రయోగం బెడిసికొట్టింది. గుజరాత్ ప్రయోగం వల్ల ఆ రాష్ట్రంలో రాజకీయ నష్టం లేకుండా లాభాన్ని మాత్రమే బీజేపీ పొందగలిగింది. దానికి భిన్నంగా దేశంలో రాజకీయ లాభనష్టాలు రెండింటినీ పొందింది. పౌర సమాజపు రాజకీయ పొరల్లో బీజేపీకి గణనీయ నష్టం జరిగింది. అదే సమయంలో సమాజ దిగువ పొరలకు చెందిన హిందువుల్లో అంతర్లీన శక్తిగా బలపడింది. గుజరాత్‌లో అధికారంలో ఉండి చేపట్టిన ప్రయోగ దశ నుంచి ఢిల్లీలో అధికారం దక్కిన తర్వాత ఐదేళ్లకు చేపట్టిన అసాధారణ రాజకీయ ప్రయోగం కశ్మీర్?. గుజరాత్?కీ, కశ్మీర్‌కీ పోలికలేనంత తేడాలు ఉన్నాయి. గుజరాత్‌లో అప్పటికే స్వతంత్రంగా బీజేపీ అధికార స్థానంలో ఉంది. కశ్మీర్‌లో సంకీర్ణ పాలనాస్థితి అప్పటికే చేజారింది. గుజరాత్ ప్రయోగం వల్ల గుజరాత్‌లో లాభం పొందినట్లు, కశ్మీర్ ప్రయోగం వల్ల కశ్మీర్ రాష్ట్రంలో లాభం పొందే అవకాశం బీజేపీకి లేదు. లోయలో ఉన్నదీ లేదు, పోయిందీ లేదు. గుజరాత్‌కి భిన్నమైన అంశం ఇది. కశ్మీర్ ప్రయోగం వల్ల బీజేపీ కశ్మీర్ లోయలో లాభపడింది లేదు. కానీ, దేశంలో మాత్రం లాభపడింది. 370, 35%ూ% రద్దు చర్యతో బీజేపీ పొందిన నష్టం ప్రధానంగా పౌర సమాజ రాజకీయ వర్గాల వరకే పరిమితం. హిందువుల్లో విద్యాధిక, మధ్యతరగతి వర్గాల్లో అంతర్లీనంగా బీజేపీ బాగా బలపడ్డది. మిగిలిన దేశంలో లాభనష్టాల్ని లెక్కిస్తే, కశ్మీర్ ప్రయోగం వల్ల కూడా దేశంలో బీజేపీ స్థూలంగా లాభపడింది. మూడో రాష్ట్రంగా మణిపూర్?లోనూ బీజేపీ మరో అసాధారణ రాజకీయ ప్రయోగాన్ని చేపట్టింది. కానీ ఇక్కడ బీజేపీ ప్రయోగం పూర్తిగా బెడిసికొట్టింది. మణిపూర్ సంక్షోభం మొదలై మూడు నెలలు దాటింది. 'మానవీయ సమాజం' దృష్టిలో అది 'మండే మణిపూర్' గా, 'తగలబడే మణిపూర్'గా పేరొందింది. అదే సమయంలో 'మండే మణిపూర్' స్థానం నుండి దేశాన్ని 'మండించే మణిపూర్'గా అది క్రమంగా మారుతోన్నది. తాను ఓ వైపు దగ్ధమౌతూనే, ఇంకోవైపు యావత్తు దేశాన్ని రగుల్కొలిపే ఉత్ప్రేరకంగా మారుతున్నది మణిపూర్. అది తన ప్రమేయం లేకుండా, తన సమస్యని దేశప్రజల సమస్యగా మారుస్తోంది. ఇంకా చెప్పాలంటే, తాను 'నెత్తురోడుతున్న గాయం' స్థానంలో ఉండి, తనకు 'కట్టుకట్టే నర్సింగ్' విధిని దేశానికి అప్పగించింది. పైగా తనని గాయపరిచిన నేరస్థుల్ని రాజకీయంగా దేశ ప్రజా న్యాయస్థానపు బోనులో నిలబెట్టింది. ముఖ్యంగా ఢిల్లీ పీఠాన్ని జాతీయంగానే కాకుండా, అంతర్జాతీయంగా కూడా ప్రశ్నలు ఎదుర్కొనే స్థానంలోకి నెట్టింది. గుజరాత్, కశ్మీర్‌లలో ఎక్కువ రాజకీయ లాభం పొందిన బీజేపీ అదే మణిపూర్‌లో ఎందుకు పొందలేకపోయింది? అక్కడ విజయవంతమై, ఇక్కడ ఎందుకు విఫలమౌతున్నది? గుజరాత్ ఊచకోత ప్రయోగం ప్రత్యక్షంగా రాజ్యం చేపట్టింది కాదు. నాడు రాజ్యం ప్రధానంగా 'తటస్థ పాత్ర'ను పోషించింది. మైనారిటీ ముస్లిం ప్రజలకి వ్యతిరేకంగా మెజార్టీ హిందువుల్ని శత్రువులుగా నిలబెట్టిన హిందుత్వ రాజకీయ ప్రయోగమది. కత్తి, కర్ర పట్టిన భౌతికసేన కనీసం అగ్రవర్ణాల నుండి సమీకరించింది కూడా కాదు. అది ప్రధానంగా బడుగు బలహీన వర్గాల ప్రజల్ని సాయుధం చేసి రక్తపాతం సృష్టించింది. అది మత సంఘర్షణ అని దేశంలోని మెజార్టీ హిందువుల్ని, ముఖ్యంగా మధ్యతరగతి, విద్యాధిక హిందువుల్ని నమ్మించడంలో హిందుత్వ శక్తులు విజయం సాధించాయి. గుజరాత్ కంటే కశ్మీర్ పూర్తి భిన్నమైనది. 'ఒకే దేశం–ఒకే రకం' నమూనా గూర్చి చెప్పినా, ఒకే రకం రాజకీయ ప్రయోగం అన్ని రాష్ట్రాల్లో సాధ్యం కాదని బీజేపీకి తెలుసు. అందుకే గుజరాత్‌కి భిన్నమైన ప్రయోగాన్ని కశ్మీర్‌లో చేపట్టింది. గుజరాత్‌లో హిందువులు మెజార్టీ కాగా, కశ్మీర్ లోయలో వారే మైనార్టీలు. గుజరాత్‌లో మైనార్టీలు కశ్మీర్‌లో మెజార్టీయులు. పైగా లోయ చారిత్రాత్మకంగా, సాంస్కృతికంగా మత సామరస్యతకు నిలయం. పండిట్ల సమస్య కేవలం జగ్మోహన్ పాలన ఫలితం తప్ప మరొకటి కాదు. ఈ నేపథ్యం వల్ల తన లక్ష్యం కోసం గుజరాత్‌లో వలె లోయ పౌర సమాజంలో కర్ర, కత్తి పట్టించి మత కల్లోలాలు సృష్టించే స్థితి లేదని బీజేపీకి తెలుసు. సైనికంగా, పాలనాపరంగా తప్ప, విద్వేష రాజనీతితో పౌరసమాజంలో అంతర్గత కల్లోలాన్ని సృష్టించే వీలు లేకుండా పోయింది. ఆ కారణంగా అప్రజాస్వామిక పద్ధతిలో 370, 35%ూ%లను రద్దుచేసే ప్రయోగాన్ని ఎంచుకుంది. సైనిక అణచివేతకు దిగింది. గుజరాత్‌కి భిన్నంగా రాజ్యమే ప్రత్యక్ష సైనిక అణచివేతకు దిగడంతో పాటు రాష్ట్రాల హక్కులు అధికరణాలు, స్వయం ప్రతిపత్తి వంటివి చర్చనీయాంశమయ్యాయి. ఈ భిన్నమైన పరిస్థితి వల్ల గుజరాత్ కంటే, కశ్మీర్ ప్రయోగం వల్ల సాపేక్షికంగా దేశంలో బీజేపీకి ఎక్కువగానే రాజకీయ నష్టం జరిగింది. ఐనా మధ్యతరగతి, విద్యాధిక వర్గాల్లో సాపేక్షికంగా బలపడింది. గుజరాత్ ప్రయోగం వల్ల పొందిన ఫలితాలతో పోల్చితే కశ్మీర్ ప్రయోగ ఫలితాలు బీజేపీకి తక్కువే వుండొచ్చు. కానీ బీజేపీ రాజకీయ కొలబద్ద మేరకు కశ్మీర్‌ది విఫల ప్రయోగం మాత్రం కాదు. దేశంలో స్థూలంగా బీజేపీకి రాజకీయ నష్టం కంటే లాభం ఎక్కువ జరిగింది. మణిపూర్ ప్రయోగం విఫలం కావడం వెనక పలు కారణాలున్నాయి. భౌతిక పరిస్థితుల రీత్యా 2002, 2019 కాలాలు ఒకటి కాదు. 2019, 2023 కాలాలు కూడా ఒకటి కాదు. సాధారణ ప్రజల్లో బీజేపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉన్న కాలమిది. అసలు ప్రజా సమస్యలను వదిలి ఇలా వరస ప్రయోగాలు ఏమిటనే విసుగు హిందూ మతస్థుల్లో సైతం క్రమంగా పెరుగుతోన్న స్థితి ఉన్నది. ముఖ్యంగా మోదీ సర్కార్ కార్పొరేట్ వర్గాల పక్షాన ఉందనే భావన వాటివల్ల నష్టపోయే హిందూ మత వర్గాల్లో కూడా క్రమంగా బలపడుతోంది. గుజరాత్, కశ్మీర్?లలో సమస్య ముస్లిం మైనార్టీ కాగా, మణిపూర్‌లో క్రిస్టియన్ మైనార్టీ. మధ్యతరగతి, విద్యాధిక హిందువుల్లో ముస్లిం వ్యతిరేకతతో పొందే రాజకీయ ఫలితాల్ని క్రిస్టియన్ వ్యతిరేకతతో పొందడం సాధ్యం కాదు. ఇంకా పాకిస్థాన్ బూచితో రెచ్చగొట్టినంతగా బర్మా, చైనాల బూచితో సాధ్యం కాదు. అంతేకాకుండా, మణిపూర్ సమస్య ఆదివాసీలది. అంతేకాక, గుజరాత్, జమ్ముల్లో వలె ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీకి సాంప్రదాయ రాజకీయ పునాది లేదు. అది క్రిస్టియన్ మైనార్టీ పునాదితో విస్తరించింది. మణిపూర్‌లో కేవలం 15లక్షల మంది మెయితీల్ని స్థిరపరుచుకోజూస్తే, అది అస్సాం మినహా మిగిలిన ఈశాన్య రాష్ట్రాల్లో చాలా ఎక్కువ నష్టపోతుంది. దేశాన్ని ఒక యూనిట్‌గా తీసుకునే ముందు, ఈశాన్య భారత్‌ని ఒక యూనిట్‌గా తీసుకొని లాభనష్టాల్ని తులనాత్మక దృష్టితో అంచనా వేసినా, బీజేపీ పొందే రాజకీయ నష్టమే ఎక్కువ. ఇప్పుడు అంతర్జాతీయ కోణంలో కూడా చూద్దాం. ముస్లిం దేశాలు భారత ప్రభుత్వం మీద ఒత్తిడి తేగలిగే స్థాయిలో లేవు.

# మైనారిటీలను వేటాడుతున్న మెజారిటీ మత రాజకీయాలు

1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి భారత దేశం స్వాతంత్ర్యం పొందినట్లు ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసినప్పుడు ...దేశ విభజనను గుర్తు చేస్తూ అల్లర్లు జరిగాయి. ఆ అల్లర్ల సాక్షిగా పుట్టిన దేశంలో నేడు అధికారంలో ఉన్న వారి నాయకత్వంలో అల్లర్లు జరుగుతున్నాయి. సామాజిక ఐక్యతను విచ్ఛిన్నం చేసి విభజనకు నాంది పలికేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో దేశం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన కోట్లాది మంది దేశభక్తులు భారత ప్రజలందరికి కొత్త, మెరుగైన జీవితం లభిస్తుందని ఆశపడ్డారు. పేదరికం, దోపిడీ లేని భారతదేశంలో మతతత్వం, మత విద్వేషం, కులతత్వం వంటి సాంఘిక దురాచారాలు నిర్మూలించబడతాయని, ప్రజాస్వామ్య హక్కులు విస్తరించబడతాయని కూడా వారు కలలు కన్నారు. అయితే స్వాతంత్ర్య పోరాటానికి సహకరించని ఆర్ ఎస్‌ఎస్ నేతృత్వంలోని బిజెపి పాలనలో...స్వాతంత్ర్య పోరాటం ద్వారా వృద్ధి చేసుకున్న ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాన్య ప్రజల శ్రేయస్సు, సామ్రాజ్యవాద వ్యతిరేకత వంటి విలువలన్నీ నేడు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. కార్పొరేట్ ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే నిరంకుశ హిందూ రాష్ట్రాన్ని స్థాపించడమే బిజెపి లక్ష్యం. నరేంద్ర మోడీ పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకిక సంప్రదాయాన్ని నిలబెట్టే రాజ్యాంగాన్నే తిరగరాసే ఎత్తుగడ జరుగుతోంది. బహుళ త్వం, సహనంతో నిండిన భారతీయ సంస్కృతి దాడికి గురవు తోంది. మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇచ్చేలా పౌరసత్వ సవరణ చట్టం, ఏకరూప పౌర స్మృతిని ప్రవేశపెట్టే చర్యలు చేపడుతోంది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదా రద్దు చేయబడింది. రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించబడింది. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ఉద్దేశపూర్వకంగానే మతపరమైన అల్లర్లను సృష్టించి ప్రజలను విభజించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని మతపరమైన, జాతిపరమైన అల్లర్లు అన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిత్యం జరుగుతున్నాయి. స్వేచ్ఛాయుతమైన చర్చకు అనుమతి ఇవ్వకుండా, ప్రభుత్వ విధానాలను విమర్శించేవారిని సస్పెండ్ చేయడం, సాధారణ ప్రసంగాలను సైతం నిషేధించడం ద్వారా నియంతృత్వ తరహా పోకడలకు పోతున్నది. లోక్‌సభకు అవిశ్వాస తీర్మానంపై చర్చకు రావడానికి కూడా సిద్ధంగా లేని ప్రధాని నేడు మనకున్నారు. సుప్రీంకోర్టు తీర్పులను కొట్టివేయడానికి చర్చ లేకుండానే పార్లమెంటులో చట్టాలను ప్రవేశపెడుతున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను ఆలస్యం చేస్తూ తనకు నచ్చని వ్యక్తులను న్యాయమూర్తులుగా నియమించడంలో మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఎన్నికల సంఘాన్ని అధికార పార్టీకి అనుకూలంగా నడిచే సంస్థగా మార్చారు. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్‌ఐఏ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి సాధనాలుగా మార్చారు. ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టేందుకు అవసరమైతే దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం అనుసరించిన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని మోడీ ప్రభుత్వం విడిచిపెట్టింది. భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదానికి జూనియర్ భాగస్వామిగా మారిపోయింది. కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించేందుకు సన్యాసులను, అర్చకులను రప్పించి ప్రధాని రాజదండం అమర్చారు. బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు మత మార్పిడులను, మతాంతర వివాహాలను నిషేధిస్తూ చట్టాలు తీసుకు వస్తున్నాయి. మూఢ నమ్మకాలు, అపోహలకు ప్రాధాన్యతనిస్తూ, సైన్స్‌ను మినహాయించే విద్యా విధానం అమలు చేయబడుతున్నది. బిజెపి ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్లకు మేలు చేసేలా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచవగ్గా కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయి. కార్పొరేట్లకు భారీ పన్ను మినహాయింపునిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు పెరిగిపోవడంతో మోడీకి అనుకూలమైన కార్పొరేట్ల సంపద అత్యంత వేగంగా రెట్టింపయింది.

### బుల్డోజర్లతో మైనారిటీలపై వేట

భవనాల కూల్చివేతలకు నిబంధనలు ఉన్నాయని కోర్టులు తరచూ గుర్తు చేస్తుంటాయి. బుల్డోజర్ రాజ్‌పై ఇతర హైకోర్టులు, సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు వినడం లేదు. ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌లో మొదలెట్టిన బుల్డోజర్ పద్ధతి అస్సాం, హర్యానా, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, గుజరాత్, మణిపూర్‌లకు విస్తరించింది.

### మణిపూర్ రాజుకుంది బుల్డోజర్ రాజ్‌తోనే....

మణిపూర్‌లో వివాదాలు మొదలైంది బుల్డోజర్ రాజ్‌తోనే. 2023 ఫిబ్రవరి 24న, చురచంద్‌పూర్ లోని సాంగ్‌జాంగ్ గ్రామంలో అటవీ భూమిని ఆక్రమించారని 16 కుకి కుటుంబాల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇంట్లోని వస్తువులను తెచ్చుకోడానికి కూడా వీల్లేకుండా ఇళ్లను కూల్చివేశారు. ఆ తర్వాత పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి.

### మైనారిటీ ప్రాంతాలే టార్గెట్

బిజెపి ఢిల్లీలో బుల్డోజర్లతో మైనారిటీ ప్రాంతాలను టార్గెట్ చేసింది. హనుమాన్ జయంతి ఊరేగింపు సందర్భంగా మత ఉద్రిక్తత సృష్టించిన సంఘ్ పరివార్ జహంగీర్‌పురిలో భవనాలను నేలమట్టం చేసింది. పోలీసుల సహాయంతో కూల్చివేతను సుప్రీంకోర్టు నిలిపివేసింది. అయితే కూల్చివేత గంటన్నర పాటు కొనసాగింది.

### గుజరాత్‌లో ప్రార్థనా స్థలాల ధ్వంసం

కచ్ ప్రాంతంలో ఆరు మదర్సాలు నేలమట్టమయ్యాయి. రామనవమి సందర్భంగా సంఘ్ పరివార్ సష్టించిన ఘర్షణల ముసుగులో హిమ్మత్‌నగర్, వడోదర, నకర్‌పురా తదితర ప్రాంతాల్లోని మైనారిటీల ఇళ్లను, సంస్థలను, ప్రార్థనా స్థలాలను బుల్డోజర్‌తో ధ్వంసం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్‌లోని ఒక మసీదులో రామనవమి వేడుకల సందర్భంగా కాషాయ జెండాను ఎగురవేశారు. మసీదులో కాషాయ జెండాను కట్టడంతో ఘర్షణ చెలరేగింది. దీనికి సంబంధించిన 47 కేసుల్లో 177 మందిని అరెస్టు చేశారు. అనుమానితులుగా భావించి ముస్లింల 57 దుకాణాలు, ఇళ్లను పోలీసులు కూల్చివేశారు. రామనవమి ఘర్షణల ముసుగులో, సంఘ్ పరివార్ అల్లర్ల తర్వాత ప్రభుత్వం బుల్డోజర్లను ఉపయోగించి 92 ముస్లింల భవనాలను కూల్చివేసింది.

### బుల్డోజర్ బాబా

ఆదిత్యనాథ్ యూపీ ముఖ్యమంత్రి అయిన బుల్డోజర్ రాజ్‌ను ప్రారంభించారు. ఇది 2017–2021లో విస్తృతంగా వ్యాపించింది. 2022 ఎన్నికల్లో ఆదిత్యనాథ్‌ను బుల్డోజర్ బాబాగా అభివర్ణించారు. నేరగాళ్లను అణచివేస్తామని ప్రకటించినప్పటికీ...ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిపై మాత్రం బుల్డోజర్ ప్రయోగించారు.

బిజెపి అధికార ప్రతినిధి నూపుర్ శర్మ దూషణకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనను అణిచివేసేందుకు బుల్డోజర్లను ఉపయోగించారు. సహరాన్‌పూర్, కాన్పూర్‌లో జరిగిన నిరసనల్లో నిందితుల ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఆరేళ్లలో పెద్ద పెద్ద భవనాలు సహా దాదాపు 500 ఇళ్లు నేలమట్టమయ్యాయి.

### అక్కడ దళితులకు ఆలయ ప్రవేశం లేదు

మధ్యప్రదేశ్‌లో, దళితులు శివరాత్రి నాడు దేవాలయాలలోకి ప్రవేశించకుండా నిషేధించారు. ఖర్గోన్ జిల్లాలోని చాప్రా గ్రామంలోని శివాలయంలోకి దళితులను రానీయకుండా అగ్రవర్ణాలకు చెందిన వారు అడ్డుకున్నారు. సెమ్రా గ్రామంలోని రామజానకి ఆలయంలో నిర్వహించిన సామూహిక విందులో దళిత కుటుంబానికి ఆహారం నిరాకరించబడింది. వాస్తవానికి దళిత సంఘాలతో పాటు గ్రామంలోని ప్రతి ఒక్కరి నుంచి విరాళాలు స్వీకరించి విందు నిర్వహించారు. బిజెపి నాయకుడు ప్రవేశ్ శుక్లా సిద్ధి జిల్లాలో గిరిజన యువకుడి ముఖంపై మూత్ర విసర్జన చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జాతీయ స్థాయిలో నిరసనలు వెల్లువెత్తడంతో అతడిని అరెస్ట్ చేశారు. జోధ్‌పూర్‌లో బోర్‌వెల్ నుండి నీరు తోడుకున్నందుకు నలభై ఆరేళ్ల కిషన్‌లాల్ భీల్‌ని కొట్టి చంపారు.

### ప్రాణం పోయాకా... అవమానమే...

వడోదరలో, కుటుంబాన్ని బహిరంగ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించకుండా నిషేధించారు. కుల దూషణలకు పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రిన్సిపాల్ వాటర్ బాటిల్ లోంచి నీళ్లు తాగినందుకు ఓ విద్యార్థిని కొట్టారు. బిజ్నోర్ జిల్లాలోని చామన్‌దేవి ఇంటర్ కాలేజీలో ఈ ఘటన చోటుచేసుకుంది.

### మణిపూర్‌లో అల్లర్లకు అంతే లేదు

మణిపూర్‌లో బిజెపి చీలిక రాజకీయాల కారణంగా 100 రోజులు దాటినా అల్లర్లకు అంతు లేదు. ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనకు గానీ, ఈ అంశంపై కచ్చితమైన సమాధానం చెప్పేందుకు గానీ సిద్ధంగా లేరు. రిజర్వేషన్ సహా డిమాండ్ల ద్వారా మైతీ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడంతో ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణలో ఉన్న అరంబై తెంగ్‌కోల్, మైతీ లీపున్ వంటి అతివాద సంస్థలు అల్లర్లను ప్రారంభించాయి. భారీ సంఖ్యలో క్రైస్తవ చర్చిలు, సంస్థలు నాశనం చేయబడ్డాయి. రెండు వందల మందికి పైగా చనిపోయారు. 60,000 మందికి పైగా పారిపోయారు. మణిపూర్ మహిళలు ఏ క్షణంలోనైనా సామూహిక అత్యాచారం, హత్యకు గురయ్యే భయంకరమైన పరిస్థితిలో ఉన్నారు.

### హర్యానాలోనూ వేట

హర్యానా లోని నూహ్ జిల్లాలో రెండు వారాల క్రితం మొదలైన మత క ల ఎ శ ల ం కొనసాగుతున్నాయి. బజరంగ్‌దళ్, విహెచ్‌పి ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిజ్‌మండల్ జలాభిషేక యాత్రలో పాల్గొన్నవారు ఈ ఘర్షణలను ప్రారంభించారు. ముఠా సభ్యులు కత్తులు, కర్రలు సహా ఆయుధాలతో వచ్చారు. మైనారిటీలు అధికంగా వున్న ప్రాంతాల్లో ఒకటైన నూహ్ జిల్లాలోకి యాత్ర ప్రవేశించిన వెంటనే అల్లర్లు మొదలయ్యాయి. ఆవుల దొంగ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు యువకులను దహనం చేసిన కేసులో నిందితుడు మోను మానేసర్, అతని బృందం యాత్రలో పాల్గొనడంతో పాటు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టర్ వివాదానికి దారితీసింది. ఘర్షణను నిరోధించాల్సిన ప్రభుత్వ యంత్రాంగాలు కూడా నిందితులకే సహాయపడ్డాయి. ఆలయంలో 3,000 మందిని బందీలుగా ఉంచారన్న రాష్ట్ర హోంమంత్రి ప్రకటనతో సమీపంలోని గుర్గావ్, ఫరీదాబాద్, పాల్వాల్ వంటి జిల్లాలకు అల్లర్లు వ్యాపించాయి. గుర్గావ్‌లో దాడి చేసిన వ్యక్తులు మసీదుకు నిప్పంటించి, ఇమామ్‌ను కాల్చి చంపారు. పల్వాల్ జిల్లాలో కూడా పలు మసీదులపై దాడులు జరిగాయి. ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. హర్యానాలో వివాదం తర్వాత రాజస్థాన్‌లో కూడా ఘర్షణలు జరిగాయి. అల్వార్ జిల్లాలో ఒక గుంపు రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను ధ్వంసం చేసింది. ఈద్ వేడుకలకు వ్యతిరేకంగా సంఘ్ పరివార్ వచ్చి రెండు నెలల క్రితం జోధ్‌పూర్, అల్వార్, కరౌలీ జిల్లాల్లో ఉద్రిక్తత సృష్టించింది.

మనుస్మృతిని రాజ్యాంగబద్ధం చేయాలని డిమాండ్ చేస్తున్న సంఘ్ పరివార్ సంస్థలు దళితులను మనుషులుగా చూసేందుకు ఇప్పటికీ ఇష్టపడడం లేదు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఉత్తర భారతదేశం లోని అనేక ప్రాంతాల్లో అంటరానితనం కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం దేశంలో దళితులపై హింస పెరిగిపోతోంది. నాలుగేళ్లలో 1,89,000 కేసులు నమోదయ్యాయి. దళితులపై 54 శాతం నేరాలు యు.పి, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో జరుగుతున్నాయి. నేరస్తులకు శిక్ష తప్పడం వల్ల దాడుల సంఖ్య పెరుగుతున్నది.



## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి.గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మన కృష్ణాజిల్లా ఎస్పీ గారు అయిన జాషువా గారి ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి గారు అయినా శ్రీ పి శ్రీకాంత్ గారి పర్యవేక్షణలో మన గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గారు అయిన శ్రీ బి. తులసిధర్ గారు మన గుడివాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో ఉన్న రౌడీషీటర్లు అందరిని పిలిపించి కౌన్సిలింగ్ చేసినారు. వారానికి ఒకసారి రౌడీ షీటర్లు అందరూ కూడా పోలీస్ స్టేషన్కు వచ్చి సంతకాలు పెట్టవలసిందిగా రౌడీ షీటర్లు రాని ఎడల తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు రౌడీలు అందరూ కూడా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదని మంచి ప్రవర్తనతో మెలగాలని చెప్పినారు. మంచి ప్రవర్తన ప్రవర్తనతో ఉండని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు...

### విద్యుత్ సంస్థల కీర్తి ప్రతిష్టలు పెంచాలి: ఆర్ .బంగారయ్య విద్యుత్ జె. ఎ. సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



పల్నాడు జిల్లా నరసరావుపేట. ఆగస్టు 17( ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను దేశంలోనే అత్యున్నతంగా ఉండేలా ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యుత్ జె. ఎ. సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బంగారయ్య పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ అంశం ముగింపు సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి చిత్ర పటానికి మరియు ఏపీసీపీడీసీయల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పద్మ జనార్ధన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగి అంకిత భావంతో నిరంతరం పాటుపడాలని ఉద్బోధించారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విద్యుత్ సంస్థలను ప్రగతిబాటలో నడిపించి లాబాలబాటలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ నష్టాలను తగ్గించుకుంటూ విద్యుత్ సంస్థలను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఉద్యోగి కంకణబద్దులు కావాల తెలిపారు. ఇంధన శాఖ ప్రగతికి ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఇంధన శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని విద్యుత్ సంస్థలను లాబాటబాట పట్టించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైనా ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలను దేశానికే ఆదర్శంగా దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, లాభాల బాటలోకి తెచ్చేందుకు నిరంతరం పాటుపడతామని, అన్నంపెడుతున్న తల్లిలాంటి సంస్థలను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యతను ఉద్యోగులుగా తాము ఏ నిమిషంలోనూ మరువబోమని ఉద్యోగులు ప్రతిన బూనారు. ఈ పీఆర్సీ ద్వారా 28355 కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నందున అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు అనంతరం మిఠాయ్ లుపంచారు

### 4వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ చెక్కుల పంపిణి



నూజివీడు, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలంలో 4వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని మండల పరిషత్ ఆవరణలో గురువారం శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండలంలో 1688 గ్రూపులకు గాను 17,799 మంది సభ్యులకు రెండు కోట్ల పద్నాలుగు లక్షల పన్నెండు వేలు రూపాయలు చెక్ ను పంపిణి చేసారు. నూజివీడు పట్టణ పరిధిలో 729 గ్రూపులకు 7,570 మంది సభ్యులకు 97 లక్షల 51 వేలు రూపాయలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరేపల్లి శిరీష, ఎంపిడిఓ విజయ్ కుమార్, వైస్ ఎంపిపి లు అక్కినేని శ్రీవాణి, దండుబోయిన స్వర్ణలత, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు శీలం రాము, కలగర వెంకటేశ్వర రావు, పిల్లా చరణ్, ఎపిఎం దయాల రాజశేఖర్, పిఆర్పి ఆనంద్, సర్పంచులు, ఎంపిటిసి లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం........... స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ఏలూరు జిల్లా డిఆర్డిఏ లో బెస్ట్ ఎంప్లాయి అవార్డును నూజివీడు ఎపిఎం దయాల రాజశేఖర్ కు రవాణాశాఖా మంత్రి, ఏలూరు జిల్లా ఇంచార్జి మంత్రి పి విశ్వరూప్, ఏలూరు జిల్లా కలెక్టర్ వి ప్రసన్న వెంకటేష్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. డిఆర్డిఏ లో బెస్ట్ ఎంప్లాయి అవార్డు తీసుకున్న నూజివీడు ఎపిఎం దయాల రాజశేఖర్ ను శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, డ్వాక్రా గ్రూప్ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి ఎంఎల్ఏ తో పాటు ప్రజాప్రతినిధులు, ఎస్.హెచ్.జి సభ్యులు పాలాభిషేకం చేశారు.

# దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదయ్యా...?

**న్యాయం చేయాలంటూ తహసిల్దార్‌కు మొర పెట్టుకున్న బాధితులు**

**స్వయంగా ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జీ లు ఆదేశాలిచ్చినా ఫలితం శూన్యం**

**తక్షణం పరిష్కరిస్తానంటూ తహసిల్దార్ స్పందించడం పట్ల బాధితుల హర్షం**



వేటపాలెం, ఆగష్టు 17, ప్రజాపాలన : నోటి దాకా వచ్చిన కూడు లాగేసుకున్న చందాన, మంజూరు చేసిన నివేశన స్థలపట్టాలను వెన క్కి తీసుకుని ఏడాదిన్నర గడిచినా, సంబంధిత రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోలేదని, తమరే న్యాయం చేయాలయ్యా..,అంటూ, తహ సిల్దార్ అశోక్ వర్ధన్ కు, అక్కాయి పాలెం మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు ఆధ్వర్యంలో, బాధితులు మొర పెట్టుకున్నారు. వివరాలను పరిశీలిస్తే.., వేటపాలెం మండలం అక్కాయి పాలెం పంచాయతీ లక్ష్మీపురం ప్రాంతంలో, 2020 సంవత్సరంలో 19 మందికి, నివేశన స్థల పట్టాలు మంజూరు చేశారు. లబ్ధిదారులలో కొందరు మెరక కూడా వేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ లోగా ఆ ప్రాంతం ఇంటి నిర్మాణానికి యోగ్యమైనది కాదని, లోతట్టు ప్రాంతం కావడం వలన, భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా, ప్రత్యామ్నాయంగా మరోచోట స్థలాలు ఇప్పిస్తామంటూ, పంచాయతీ వీఆర్వో తమకు ఇచ్చిన నివేశన స్థలపట్టాలను, వెనక్కి తీసేసుకున్నారని, లబ్ధిదా రులైన బాధితులు, తహసీల్దార్ అశోక్ వర్ధన్ కు తెలియజేశారు. ఇదే సమస్యను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కర ణం వెంకటేష్ లకు బాధితులు తెలియజేయగా, వారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినా, నేటికీ తమకు ఎటువంటి న్యాయం జరగలేదని వారు తహసిల్దార్ ఎదుట వాపోయారు. 2020లో తమకు నివేశన స్థల పట్టాలు ఇవ్వగా, ఏడాదిన్నర క్రితం వీఆర్వో ఆ పట్టాలను తమ వద్ద నుండి తీసేసుకున్నారని, కానీ నేటికీ ప్రత్యామ్నాయ స్థలాలు చూపించలేదని, పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు మాట్లాడుతూ, కడు పేదరికంలో అల్లాడుతున్న లబ్ధిదారులు, అద్దె ఇళ్లల్లో ఉంటూ, ఇంటి అద్దెలు చెల్లిం చలేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని, తహసిల్దార్ అశోక్ వర్ధన్ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జీ లు రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చి, సుమారు నెలరోజులు గడుస్తున్నా, నేటికీ స్పం దించకపోవడం దారుణం అన్నారు. స్పందనలో జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చేందుకు బాధితులు సిద్ధమవుతుంటే, నూతనంగా వచ్చిన తహసిల్దా ర్ న్యాయం చేస్తారనే నమ్మకంతో, మీ దగ్గరికి తీసుకు వచ్చానంటూ, తహసిల్దార్ అశోక్ వర్ధన్ కు పరిస్థితిని వివరించారు.

**అధైర్య పడవద్దు.., అండగా ఉంటానని, తహసిల్దార్ అశోక్ వర్ధన్ భరోసా**

విషయం మొత్తం విని,అర్థం చేసుకున్న తహసిల్దార్ అశోక్‌వర్ధన్ వెంటనే స్పందించారు.బాధితులకు జరిగిన అన్యాయానికి విచారం వ్యక్తం చే శారు.అక్కాయి పాలెంపంచాయతీ వీఆర్వోను పిలిచి, తక్షణమే ఎంక్వయిరీ చేసి, సమస్యను పరిష్కరించాలని, హౌసింగ్ ఏఈ.తో, తాను మాట్లాడతానని, బాధితులకు హామీఇచ్చారు. అధైర్య పడవద్దు.,అండగా ఉండి..,వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

**తహసిల్దార్ స్పందన పట్ల బాధితుల హర్షం**

తహసిల్దార్ అశోక్ వర్ధన్ తమ సమస్య విన్న వెంటనే సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరించేందుకు, అక్కడి కక్కడే సంబంధిత అధి కారులకు, ఆదేశాలు జారీ చేయడం పట్ల, మాజీ సర్పంచ్ రామారావు, బాధితులు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి భరోసా కల్పించిన తహసిల్దార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాలు తెలియజేస్తూ, న్యాయం చేయాలని కోరుతూ, తహసిల్దార్ అశోక్‌వర్ధన్ కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో,బాధితులతో పాటు మద్దతుగా, మాజీ సర్పంచ్ రామారావు, విజయ్‌బాబు, కర్రా.వెంకటే శ్వర్లు, కె.బుజ్జమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్ర

**ఎన్నికలసంఘానికి ఆధారాలతో ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు**



పర్చూరు, ఆగష్టు 17, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గంలో, అక్రమంగా జరుగుతున్న ఓట్ల తొలగింపుపై తక్షణ చర్యలు కోరుతూ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ లేఖలో నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలిగించడానికి, అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, అధికారులపై ఒత్తిడి చేస్తూ, నిబం ధనలను ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సర్వేలో బూత్ లెవెల్ ఆఫీసర్లపై, పోలీసు అధికారులు రోజు వారీ సమీక్ష చేస్తున్నార ని పేర్కొన్నా రు. ఫారం నెం.7 ద్వారా తెలుగు దేశం పార్టీ ఓటర్లను తొలగించడానికి, అధికార పార్టీ తరఫున పోలీసులు, నిబంధనలకు విరు ద్ధంగా పనిచేస్తున్నారని వివరించారు. గంపగుత్తగా పెద్ద మొత్తంలో, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తీసివేయడానికి బిఎల్ఓ, ఎన్నికల సిబ్బంది పై, అధికారపార్టీ నేతలు తీవ్ర ఒత్తిళ్ళకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కరువుపీడిత జిల్లా కావడంతో, చాలా మంది ప్రజలు హైదరాబాద్‌లో జీవిస్తున్నారని, యువకులు విద్య లేదా తాత్కాలిక ఉపాధి కోసం, వెళ్ళి స్థానిక గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తు న్నారని, వలస వెళ్లారనే పేరుతో ఓట్లను తొలగించాలని కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వారికి తల్లిదండ్రులు, కుటుంబాలు వున్నాయని ఈసిఐ సూచించిన నిబంధన లకనుగుణంగానే ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులుగా భావిస్తున్న వారి ఓట్ల తొలగింపు కై, పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే దృష్టి సారించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఓట ర్లను తొలగించి, రాజకీయ లబ్ధి పొందాలని, ఎన్నికల నియ మ, నిబంధనలకు విరుద్ధంగా, అధికారపార్టీ నాయకులు వ్యవ హరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దాదాపు 50 శాతం పోలింగ్ బూత్‌లకు, మహిళా పోలీసులను బూత్ లెవల్ ఆఫీసర్‌లుగా నియమించారని తెలిపారు. వారి పనిపై ఒత్తిడి తెచ్చేందుకు, అధికార పార్టీకి అనుకూలంగా పని చేసేలా, నిబంధనలకు విరుద్ధంగా సాధారణ పోలీసు అధికారులను, వారిపై మానిటరింగ్ చేసే బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. ఈ మహిళా పోలీసు లపై నియోజక వర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, పోలీసు ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు,సమీక్షిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగు లైన, ఇతర బూత్ లెవల్ ఆఫీసర్ల సంక్షేమ సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఓటరు నమోదు తొలగింపులో అవక తవకలకు పాల్పడేలా, వారి రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ హెడ్‌లు ఒత్తిడి చేస్తూ, పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఫారం 7ను దాఖలు చేసి, నియోజక వర్గం మొత్తం ఓటర్లను తొలగించడం అనేది, ఎన్నికల ప్రక్రియను తారుమారు చేయడమే అన్నారు. ఓటరు సవరణలో ఎలాంటి వత్తిడి లేకుండా, నిబంధనలు పాటించేలా, అధికారులను ఆదేశించాలన్నారు. అత్యంత గోప్యంగా సాగుతున్న ఈ ఓటర్ల తొలగిం పు వ్యవహారాన్ని, ప్రత్యేక కేసుగా పరిగణించి, సమగ్ర విచారణ జరపాలన్నారు. ఎన్నికల నేరాలకు పాల్పడేలా బూత్ స్థాయి అధికా రులపై , ఒత్తిడి తెస్తున్న పోలీసు, ఇతర అధికారులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ లో అవకతవకలు జరగకుండా, రాష్ట్రం మొత్తం ఆదర్శంగా ఉండేలా, అధికారులు స్వేచ్ఛ గా పనిచేసేలా, వారిపై ఒత్తిడి లేకుండా, చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ల పరిశీలన నిజాయితీగా జరగాలి: ఏం.ఏ షరీఫ్



భీమవరం ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి) : దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఒకే డోర్ నెంబర్లోని కుటుంబీకులను వేరు వేరు పోలింగ్ బూత్ లలో వైసీపీ ప్రభుత్వం వార్డు వాలంటీర్ల ద్వారా చేర్పించారని వారందరినీ తిరిగి ఒకటే బూత్ లోకి చేర్పించాలని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కుల, ఆదాయ ఇతర ధ్రువీకరణ పత్రాలను గత మూడు మాసాలుగా జారీ చేయకుండా సురక్ష పథకం పేరుతో ఒకేసారి ఇవ్వడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. జిల్లాపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి చైతన్య రథయాత్ర విజయవంతంగా పూర్తి చేయడానికి జగన్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకు వెళుతూ పార్టీని బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకున్నామని త్వరలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఉమ్మడి గోదావరి జిల్లాలో నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు, మాజీ మంత్రి పీతల సుజాత, పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారథి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, దొమ్మేటి వెంకట సుధాకర్, పోతుల అన్నవరం, జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు, తణుకు నియోజకవర్గ పరిశీలకుడు దాసరి శ్యామ్ చంద్రశేషు, జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, జిల్లా అనుబంధ కమిటీల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర కమిటీల నాయకులు పాల్గొన్నారు.

### జర్నలిజంలో ఉజ్వల భవిష్యత్తు



మచిలీపట్నం : ఆగస్ట్ 17, ప్రజాపాలన :ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా కు ఉజ్వల భవిష్యత్తు ఉందని, సమాజానికి అపారమైన జ్ఞానాన్ని అందిస్తూ సమాచారాన్ని ప్రసారం చేస్తూ ప్రజలను మేలుకొలుపుతున్నది మీడియా అని వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 67 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మచిలీపట్నంలో ఏపీడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ చలమల శెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని సీనియర్ జర్నలిస్టులు అయిన మురళీకృష్ణ, బాబు బహుదూర్, ఐ ఎన్ పి ఆర్ తరఫున ఇన్చార్జి డిపిఆర్ఓ శ్రీనివాస్..డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు... సన్మానించారు. అనంతరం డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మన చుట్టూ ఉన్న వివిధ సామాజిక, రాజకీయ ,ఆర్థిక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు వివరించే దర్పణమే మీడియానే కొనియాడారు .పౌర సంబంధాలను మెరుగుపరుచుకోవడం తోపాటు సమాజంలో నిర్మాణాత్మక పాత్ర మీడియా పోషిస్తుందన్నారు . జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా వ్యాప్తి చెందుతున్న మీడియా పలు సవాళ్లు ఎదుర్కొంటూ సమాజానికి సమాచారాన్ని అందజేయడంలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి అశోక్ కుమార్, పి జాషువా, నాగేశ్వరరావు, శ్రీరామ్, కిషోర్, రమణ, రఫీ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ప్రసాద్ దుర్గాప్రసాద్, ప్రకాష్, శాస్త్రి, శేష సాయి, నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ స్ట్రోక్ వచ్చిన వారికి రూ.40,000 ఇంజక్షన్ ఉచితంగా అందిస్తున్నాం

## నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా బ్యూరో . నరసరావుపేట. ఆగస్టు 17 (ప్రజా పాలన ప్రతినిధి. )హార్ట్ స్టాక్ వచ్చిన వారికి వెంటనే 40 వేల రూపాయలు ఇంజక్షన్ ఉచితంగా అందిస్తున్నట్లు ఏరియా వైద్యశాలలో సిబ్బంది కొరత లేకుండా చేసామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు .గురువారం నరసరావుపేట పట్టణంలో పల్నాడు రోడ్డులోని "నరసరావుపేట ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ ను" అకస్మాత్ తనికి చేపట్టిన గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . అనంతరం జనరల్ వార్డ్ లోని పేషెంట్లు దగ్గరకి వెళ్లి వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. అదేవిధంగా హాస్పిటల్లో పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నరసరావుపేట ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారులు గౌరవ శాసన సభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివా స్ రెడ్డి కి హాస్పిటల్ కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏరియా వైద్యశాలలో గతంలో 15 మంది సిబ్బంది ఉండేవారని ఇప్పుడు 45 మంది సిబ్బందిని ఏర్పాటు చేసిందని తెలిపారు. 50 మంది డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. వైద్య సేవలు ఏరియా వైద్యశాలలో సక్రమంగా జరుగుతున్నాయని అన్నారు. బ్లడ్ టెస్ట్ లు , స్కానింగ్ లు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఆర్ట్ స్టాక్ వచ్చినవాళ్లు చాలామంది చనిపోతున్నారని ఇప్పుడు ప్రత్యేకంగా ఆర్ట్ స్టాక్ కు వచ్చిన వారికి 40 వేల రూపాయలు ఖర్చుతో ఇంజక్షన్ చేస్తున్నామని ఆ ఇంజక్షన్ కూడా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు .గతంలో గ్రామాలలో హార్ట్ స్ట్రోక్ వస్తే పట్టణానికి వచ్చేలోపు 50% చనిపోతున్నారని అన్నారు. ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చాలా బాగుందని గ్రామాల్లో సుమారు 50 నుంచి 100 ఓపీలు వస్తున్నాయని అన్నారు. అక్కడే వైద్య పరీక్షలు చేసి అక్కడే మందులు ఇస్తున్నారని పేద ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మంచి వైద్య సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వైద్య శాఖలో 44 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు . ముఖ్యమంత్రి వైయస్ జగన్ వైద్య శాఖ పై ప్రత్యేక దృష్టి సాధించారన గ్రామాల్లో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ డిసిహెచ్ రంగారావు , డాక్టర్ శేషి రెడ్డి , కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నోడల్ అధికారి హనుమ నాయక్ , మరియు వివిధ వైద్యాధికారులు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ బందరు తహ సిల్దార్ కార్యాలయ సందర్శన



మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 17, ప్రజాపాలన :జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గురువారం మచిలీపట్నం తాసిల్దార్ కార్యాలయం సందర్శించి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ఇంటింటి వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ఇంటింటి వెరిఫికేషన్ కార్యక్రమం లో భాగంగా బందరు నియోజకవర్గంలో వెరిఫికేషన్ ప్రక్రియ తాజా స్థితి, వెరిఫికేషన్ నిర్వహించిన విధానం సంబంధిత రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారునియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో మరణించిన ఓటర్ల పేర్లు తొలగింపు, డబల్ ఎంట్రీలు ఉన్న పేర్లలో ఒకచోట తొలగింపు, షిఫ్టింగ్ ఓటర్లు తదితర సందర్భాల్లో బి ఎల్ ఓ లు ఏ విధమైన చర్యలు తీసుకున్నారో , వారు నిర్వహించిన రికార్డు రాండం తనిఖీ చేసిన కలెక్టర్ రికార్డ్ నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రికార్డు సరిగా నిర్వహించలేదని, వారం రోజుల్లో రివెరిఫికేషన్ నిర్వహించాలని కలెక్టర్ ఆర్డిఓను ఆదేశించారు.రికార్డు సరిగా నిర్వహించని బిఎల్ఓ లను పర్యవేక్షకులను బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సింగిల్ డోర్ నెంబర్ తో 10 కంటే ఎక్కువ ఓటర్ల నమోదు సందర్భాల్లో బిఎల్ వోలు ఏ విధమైన చర్యలు తీసుకున్నారు, వారు నిర్వహించిన రికార్డు కలెక్టర్ పరిశీలించారు.వెరిఫికేషన్ అనంతరం డేటా ఆన్లైన్ నమోదు ఆపరేటర్ లాగిన్ నుండి అప్రూవ్ అధికారి లాగిన్ వరకు ఏ విధంగా జరిగిందో కలెక్టర్ పరిశీలించారు.బందర్ ఆర్డీవో ఐ కిషోర్, తహ సిల్దారు ఎం శ్రీవిద్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రయ్య, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేద్దాం: జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ

మచిలీపట్నం టౌన్: ఆగస్ట్ 17, ప్రజాపాలన : ఈ నెల 19 వ తేదీనతేదీన



ఉమ్మడి కృష్ణా జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభోతున్న సందర్భంగా జిల్లాలోని దళితులంతా ఏకమై పాదయాత్రకు సంఘీభావం తెలుపవలసిందిగా మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో దళితులు ఎంతో అభివృద్ధి చెందారని ఎస్సీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటినుండి వ్యక్తిగత రుణాలు విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని అదే విధంగా దళిత మహిళలకు రక్షణ కల్పిస్తూ ఏర్పాటుచేసిన ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన దళితులు దగా పడుతూనే వస్తున్నారని దళిత మహిళలపై అఘాయిత్యాలు చేస్తున్న వారిపై కనీస చర్యలు తీసుకోకుండా జగన్ నిమ్మకు నేరెట్టి నట్టు కూర్చున్నారని ఆయన అన్నారు. అందుకనిదళితులు మరల స్వేచ్ఛగా భద్రతతో జీవించాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మాత్రమే జరుగుతుందని అందుకని జిల్లాలోని దళితులంతా ఏకమయ్యి ఈనెల 19 నుండి 22 వరకు ఉమ్మడి కృష్ణ జిల్లాలో జరుగునున్న యువ నాయకుడు నారా లోకేష్ గారి యువకులం పాదయాత్ర వేలాది గా తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కలపాల కిషోర్, మచిలీపట్నం టౌన్ అధ్యక్షురాలు దేవరపల్లి అనిత, వసంత,లింగం విజయ్ యువరాజ్ పందిపాటి సుధాకర్ సిరివెళ్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఏర్పాటుచేసిన ప్లాట్ ఫామ్ మీదనే అన్ని విగ్రహాలు ఏర్పాటు చేసేలా కార్యాచరణ: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి: గాంధీ సెంటర్లో ఉన్న విగ్రహాల తొలగింపు పై ఈనాటి వరకు స్తబ్దత నెలకొంది హైకోర్టు తీర్పురాకారం ట్రాఫిక్ ఇ బ్బందులను దృష్టిలో పెట్టుకొని విగ్రహాలను తొలగిం చవచ్చని హైకోర్టు సూచించిన నేపథ్యంలో స్థానిక మున్సిపల్ అధికారులు విగ్రహాలను తొలగించారు వాటిని తిరిగి నూతనంగా ఏర్పాటుచేసిన ప్లాట్ఫామ్ మీద సమాంతరంగా అన్ని విగ్రహాలను ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 ఏళ్ళ క్రితం పట్టణంలో 11 వేల జనాభా ఉన్న ప్పుడు ఏర్పడిన నందిగామ గాంధీ సెంటర్.నేడు ప ట్టణంలో 60 వేలమంది రాకపోకలు సాగిస్తున్నారు ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగిందన్నారుపట్టణీకరణకు అనుగుణంగా మా హయాంలో గాంధీ సెంటర్ ను అ భివృద్ధి చేయాలని ఆశించాంఅభివృద్ధి జరిగితే మాకు మంచి పేరు వస్తుందని ఓర్వలేక.సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము హైకో ర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చారన్నారుహైకోర్టుకు వెళ్ళిం ది తెలుగుదేశం పార్టీనేఅభివృద్ధిని అడ్డుకుంది తెలు గుదేశం పార్టీనే.అదే హైకోర్టు 17 నెలల తర్వాత తీ ర్పు ఇచ్చింది విగ్రహాలను తొలగించమనిట్రాఫిక్ ఇ బ్బందు లేకుండా చేయాలని సూచించిందన్నారుఅ నంతరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి.అన్ని పార్టీల, విద్యావేత్తల, పట్టణ ప్రముఖుల అభిప్రాయా లను తీసుకున్నాం.. అఖిలపక్ష సమావేశానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని కూడా కమిషనర్ ఆ హ్వానించారుసాక్షాత్తు అదే సమావేశంలో తెలుగుదే శం పార్టీ ప్రతినిధులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీ నారాయణ, శాఖమూరి స్వరలతలు పాల్గొని మేము అభివృద్ధికి అడ్డుపడటం లేదు. హైకోర్టు తీర్పు ప్రకా రం విగ్రహాలను తొలగించండి. వాటిని మరలా ఏర్పా టు చేసే విధంగా చర్యలు తీసుకోండని సూచించారు మెజారిటీ సభ్యుల, పార్టీల అభిప్రాయాల ప్రకారం హా స్పిటల్ స్థలంలో ఏర్పాటు చేసిన ప్లాట్ ఫాం మీదనే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ వి ధంగా ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీ సుకుంటున్నామన్నారువచ్చే 2, 3 నెలల్లో లిమ్కా బు క్ ఆఫ్ రికార్డ్స్లోక్కిన గాంధీ విగ్రహం ఏర్పాటుకు చ ర్యలు తీసుకుంటున్నామన్నారు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి మహాత్ముని విగ్రహం ఏర్పాటు చే సేందుకు ప్ర యత్నం చేస్తున్నామని తెలిపారుఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహ స్థల ఏర్పాట్లను పరిశీలించిన స్పెషల్ కలెక్టర్ వసంత బాబు

### స్పెషల్ కలెక్టర్ వెంట మాల మహానాడు రాష్ట్ర నాయకులు



పల్నాడు జిల్లా .సత్తెనపల్లి .ఆగష్టు 17 (ప్రజా పాలన ప్రతినిధి. ): పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో మాలలు గత కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని గ్రామంలోని పెద్దల సహకారంతో దిమ్మె ఏర్పాటు చేసుకొను చుండగా ఆ దిమ్మె పక్కనే ఉన్న అగ్రకులానికి చెందిన కొందరు మాల వాళ్ల బొమ్మ మావద్ద కాదు మీ పల్లెలో పెట్టుకోండి అంటూ అవహేళనగా మాట్లాడి కట్టిన దిమ్మెను ధ్వంసం చేసి దాడి చేసిన విషయం పై జిల్లా ఎస్పీ కి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా గురువారం చాగంటి వారి పాలెం గ్రామంనకు స్పెషల్ కలెక్టర్ వసంత బాబు మరియు అధికారులు విచ్చేసి స్థలం పరిశీలించి చాగంటి వారి పాలెం గ్రామం మాలపల్లి లో వారి సమస్యలు తెలుసుకొని తదుపరి ఇరువర్గాల సమస్యను అర్జీ ద్వారా తీసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. తదనంతరం మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం అరిష్టమంటూ ఒక



కులానికి పరిమితం చేసేలా నేటికీ కులం పేరుతో అవమానిస్తున్న అగ్రకులాల్లోని కొంతమంది వ్యక్తులు వ్యవహరించడం వారి కులాహంకారానికి నిదర్శనమని నిన్నగాక మొన్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకొని గ్రామాల్లో పట్టణాల్లో మాకు స్వాతంత్రం వచ్చిందని జండా వందనాలు చేసిన అధికారులు లారా ప్రజాప్రతినిధులారా సమసమానత్వం గురించి, అంటరానితనం నేరమని అంబేద్కర్ అంటే ఒక కులానికో, మతానికో కాదు ఈ దేశం లోని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన వ్యక్తి అని ఎందుకు ప్రభుత్వ అధికారులు సివిల్ రైట్స్ డే పేరిట జరగవలసిన కార్యక్రమాలలో చెప్పటం లేదు,ఎందుకు అటువంటి మీటింగ్స్ ఏర్పాటు చేయటం లేదు, ఎవరైతే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు అడ్డుకున్నారో ఎవరైతే విగ్రహంతో పాటు కులాన్ని అవమానించారో వారిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ అధికారులు కృషి చేసి, ఎప్పుడో మాలపల్లికి నడవడానికి ఇచ్చిన కొంత దారిని కూడా ఆక్రమించి అంబేద్కర్ గారి విగ్రహానికి ప్రభుత్వ స్థలంలో రెండు అడుగులు ఇవ్వటానికి అడ్డుపడుతున్న కుల మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని రానున్న రోజుల్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జిల్లా వ్యాప్తంగా దళిత కుల ప్రజాసంఘాలను ఏకం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పలు అధికారులతో పాటు,గ్రామ సర్పంచ్ , మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం,పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు చంద్ర, నరసరావుపేట నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు వుస్తేలా జయరావు, నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, జాస్త నాగమల్లేశ్వరరావు,రుద్రపాటి పెద కేసవులు,గుమ్మడి ఆనందరావు, ఆకుల సుమంత్,పోపూరి కోటేశ్వరరావు,శ్రీనివాసరావు,ఆకుల బాగ్యమ్మ, అక్కల సాంబమ్మ ,మంచాల నాగేంద్రమ్మ ,దమ్ము కాంతమ్మ తదితరులు ఉన్నారు ...

## 29వ వార్డులో తెదేపా మహాశక్తి కార్యక్రమం




నరసాపురం, ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 29వ వార్డులో గురువారం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నేతలతో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహిళల కొరకు మహానాడులో ప్రకటించిన మహాశక్తి పథకంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మహిళలకు ఇస్తున్న హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, పొన్నాల నాగబాబు, సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, కడిమి హేమలత, బస్వాని మిస్సమ్మ, కడిమి సంతోష్ కుమార్, చెట్టుం ప్రసాద్, బస్వాని లక్ష్మణరావు, కింతాడ ప్రవీణ్ కుమార్, సిర్రా నాగబాబు, కడిమి ప్రవీణ్ కుమార్, గుడాల సునీత, కొలచన పద్మ, తిరుమాని శశిదేవి, బస్వాని నాగమణి, షేక్ యూనిస్ బేగం, బర్రె రామలక్ష్మి, షేక్ మున్ని, షేక్ లాలు, షేక్ బిబియ, ఎండి నైమా భాను, నంద రామకృష్ణ, బర్రె సింహాచలం, పట్నాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి రమేష్ బాబు అనవసర ప్రేలాపనలు, గోబెల్స్ ప్రచారాలు మానుకోవాలి: మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్




అవనిగడ్డ : ఆగస్ట్ 17, ప్రజాపాలన సింహాద్రి రమేష్ బాబు అనవసర ప్రేలాపనలు, గోబెల్స్ ప్రచారాలు మానుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ సూచించారు. సముద్రపు కరకట్ట అభివృద్ధిని డిమాండ్ చేస్తూ బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నాగాయలంక మండలం సంగమేశ్వరం నుంచి గుల్లలమోద వరకు పాదయాత్ర చేశారు.బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు నుంచి కృష్ణాడెల్టా ఆధునీకరణ పనుల్లో అవినీతి జరిగిందంటూ పాట పాడుతున్న సింహాద్రి రమేష్ బాబు గెలిచిన తరువాత కూడా అదే పాట పడుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయితే ప్రభుత్వ విచారణ ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారం చేయటం మాని ఇప్పటికైనా దమ్ము ధైర్యం ఉంటే ప్రభుత్వ సంస్థతో విచారణ నిర్వహించాలనీ..లేకుంటే సీబీఐ విచారణ కూడా చేయించుకోవచ్చని సూచించారు. ఇవేమి లేకుండా ఊరికే తప్పుడు ప్రచారాలు చేస్తూ కరపత్రాలు వేయిస్తా అంటే ఇక్కడ నమ్మటానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కరపత్రాలు వేస్తామంటే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరన్నారు. సింహాద్రి రమేష్ బాబు గురించి నియోజకవర్గ ప్రజలు పూర్తిగా గ్రహించారన్నారు. నాలుగేళ్ళ నుంచి అభివృద్ధి చేయకుండా వదిలేసిన కోడూరు రోడ్డుపై సింహాద్రి రమేష్ బాబు సిగ్గుశరం ఉంటే వెళ్లే వాడు కాదన్నారు. సిగ్గు లేదు కనుకే నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పుకుంటూ తిరుగుతున్నారన్నారు. సముద్రపు కరకట్టల అభివృద్ధి, ఆక్వా రంగానికి పునర్ వైభవం మళ్ళీ టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. నిత్యం అబద్దాలు చెబుతూ అభివృద్ధి చేయని సింహాద్రి రమేష్ బాబును ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సిగ్గులేకుండా అబద్దాలు ప్రచారం చేసే సింహాద్రి రమేష్ బాబుకు సిగ్గు వచ్చేలా చేస్తారని బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు.

## అవనిగడ్డ మండలం ఎడ్లంక గ్రామం కు వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ జన సైనికుల నిరసన దీక్ష



అవనిగడ్డ : ఆగస్ట్ 17, ప్రజాపాలన : సీఎం జగన్ మోహన రెడ్డి గత సంవత్సరం అక్టోబర్ నెలలో అవనిగడ్డ లో జరిగిన బహిరంగ సభ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 8.5 కోట్లు నిధులు విడుదల చేయాలని, ఎడ్లంక గ్రామం కు వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఈరోజు ఎడ్లంక గ్రామం లోని కృష్ణా నదీ తీరంలో నిరవధిక నిరసన దీక్ష ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం స్పందించి, వంతెన నిర్మాణం విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దీక్ష కొనసాగుతుందని, లేని పక్షంలో నియోజక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో ఈ విషయం ను తీసుకు వెళ్లి నిధులు విడుదల చేయించే వరకు కూడా జనసేన పార్టీ పోరాటం కొనసాగుతుందని మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు చెప్పారు

## సీనియర్ జర్నలిస్టు సి.హెచ్.వి.ఎం. కృష్ణ రావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన కొమ్మినేని

విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి ఆగష్టు 17 : సీనియర్ జర్నలిస్టు, శ్రీ సి.హెచ్.వి.ఎం. కృష్ణా రావు మృతి పట్ల ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పత్రికా రంగంలో ఒక సాధారణ స్ట్రింగర్ గా ప్రవేశించి తన ప్రతిభా పాటవాలతో ఉన్నత స్థానాలకు ఎదిగారని ఆయన అన్నారు. ఈనాడు, ఆంధ్ర ప్రభ, ఆంధ్ర భూమి, డక్కన్ క్రానికల్, న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ పత్రికల్లో ఆయన పనిచేశారన్నారు. డక్కన్ క్రానికల్ ఆంగ్ల దిన పత్రిక లో 18 సంవత్సరాలకు పైగా న్యూస్ బ్యూరో ఛీఫ్ గా పనిచేశారన్నారు. పత్రికా రంగంతో ఆయనకు 47 సంవత్సరాల విడదీయరాని బంధం ఉందని ఆయన అన్నారు. గత కొద్ధి కాలంగా ఆయన అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమన్నారు.ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పత్రికా రంగంలో ఒక సాధారణ స్ట్రింగర్ గా ప్రవేశించి తన ప్రతిభా పాటవాలతో ఉన్నత స్థానాలకు ఎదిగారని ఆయన అన్నారు.

## "దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నూతన కార్యవర్గ నియామకం"



పల్నాడు జిల్లా నరసరావుపేట. ఆగస్టు 17 (ప్రజా పాలన ప్రతినిధి): దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నూతన కార్యవర్గ నియామకం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరాజు , జాతీయ ఉపాధ్యక్షులు కళ్యాణి చౌరాసియా ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన కమిటీ కలసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ శాసన సభ్యులు లిడా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలి లిపల్నాడు జిల్లా "దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్"లి నూతన కార్యవర్గాన్ని ఆవిష్కరించారు. సభ్యులనుద్దేశించి పలు సూచనలు,సలహాలు అందించారు.లిశాసన సభ్యులలి వారిని లినూతన కార్యవర్గ సభ్యులులి గజమాల, దుస్సాలువలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. "దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్"లి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి.వెంకటేశ్వర రాజులి , జాతీయ ఉపాధ్యక్షురాలు లికళ్యాణి చౌరాశియాలి ,లిపల్నాడు జిల్లా దిశ నూతన కార్యవర్గంలి లో లి"షేక్ షాహిన"లి, పల్నాడు జిల్లా ఛైర్పర్సన్, లి"మున్నంగి జయమ్మ",లి వైస్ ఛైర్పర్సన్, లి"షేక్ షారీఫ బి"లి, సెక్రెటరీ, లి"తోట వెంకట శివమ్మ"లి, ట్రేజరర్, లి"షేక్ జాన్ బి"లి, జాయింట్ సెక్రటరీ గా లిఅధికారిక ఉత్తర్వులులి జారీ చేశారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేషన్ సుధాకర్ బాబు సబ్బితిలి నిర్వహించారు.

## బడుగులకు అండగా వైకాపా జెండా

**సన్నాహక సమావేశంలో మంత్రి అంబటి**



సత్తెనపల్లి : ప్రజాపాలన :జనాభాలో అత్యధిక శాతం ఉన్న బడుగులకు వైయస్సార్ సిపి జెండా అండగా ఉందని, యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో బడుగులకు రాజ్యాధికారాన్ని చేరువ చేశారని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అమర్ రాంబాబు అన్నారు. గురువారం పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ నిమ్మకాయల రాజనారాయణకు ఆసియా ఖండంలోనే అతి ఖ్యాతిగాంచిన మిర్చి యార్డు ఛైర్మన్ గా నియమించడం నియోజవర్గానికి చెందిన నాగార్జున యాదవ్ కు విద్యా అభివృద్ధి సంక్షేమ కల్పన కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించి మన నియోజకవర్గానికి బీసీలు తరఫున అత్యధిక ప్రధాన ఇచ్చిన ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తూ... 22వ తేదీన బీసీ గర్జన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న బీసీ లు ముఖ్యంగా యాదవ సామాజిక వర్గం ఈ కార్యక్రమాన్ని కుటుంబ పండుగలా భావించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి , జడ్పిటిసి సభ్యులు జూనియర్ బోయిన హరీష్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండల సభ్యులు కళ్ళంవిజయభాస్కర రెడ్డి, ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్క శీను, లోక మాధవ్, చిలకా జైపాల్ పలు గ్రామాల బీసీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యను అంగడిలో సరుకుగా మార్చిన జగన్ సర్కార్




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వైద్యవిద్యను అంగడిలో సరుకుగా మార్చి, వ్యాపారమయం చేయడానికి తీసుకువచ్చిన 107,108 జీవోలను తక్షణమే రద్దు చేయాలని బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి యస్ యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి సర్కిల్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యు జిల్లా అధ్యక్షులు .రఫీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరం నుండి నంద్యాల,విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నంలో ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించిందని అన్నారు. అయితే ఈ మెడికల్ కాలేజీల్లో సీట్లను %ూ% కేటగిరి కన్వీనర్ కోటా-50శాతం , బి కేటగిరి సెల్ఫ్ ఫైనాన్సింగ్ -35 శాతం, సి కేటగిరి యన్ ఆర్ ఐ కోటా 15 శాతం మూడు కేటగిరిలుగా వర్గీకరించి ఫీజులను వరుసగా 15వేలు, 12 లక్షలు, 20 లక్షలు రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయిస్తూ 107,108 జీవోలను జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ వైద్య కాలేజీల్లో ఇప్పటి వరకూ 100 శాతం సీట్లను కన్వీనర్ కోటా క్రిందనే భర్తీ చేసే వారని, నేడు బి, సి కేటగిరీలుగా మార్చి వైద్య విద్యను ఎస్సి ఎస్టీ బిసి, మైనార్టీ విద్యార్థులకు దూరం చేస్తుందని అన్నారు. అంతేకాకుండా మెరిట్ విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. వైద్య కళాశాలల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని, జాతీయ వైద్య మండలి అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం బి, సి కేటగిరిలుగా చేసి ఫీజులు ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. పేద బడుగు విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే 107,108 జీవోలను తక్షణమే రద్దు చేయాలని, అలాగే పీజీ మెడికల్ మరియు డెంటల్ కాలేజీల్లో పెంచిన 15 శాతం ఫీజులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పాఠశాల విద్యను ధ్వంసం చేసిందని, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యకు ఫీజు రియంబర్స్ మెంట్ ను 77 జీవో తెచ్చి గత మూడు సంవత్సరాల నుండి వేలాది మంది పేద విద్యార్థులు పీజీ విద్యకు దూరం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు జిల్లా నాయకులు బాలాజీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహిద్, వినోద్ ,పి డి యస్ యు పట్టణ నాయకులు నరసింహ,వినోయ్,స్వామికుమార్,రాజు, రామన్న, జయ, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ,రవి,హరి దితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ స్వాతంత్రోద్యమ యోధులు ముత్తుకూరు గౌడప్ప, గులాం రసూల్ ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా కాంపౌండ్ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న కూడలిలో రాయలసీమ నుండి మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు ముత్తుకూరు గౌడప్ప,గులాం రసూల్ ఖాన్ ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. నేడు బిర్లా కాంపౌండ్ వద్ద గల కూడలిలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో ముత్తుకూరు గౌడప్ప,గులాం రసూల్ ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ నుండి మొట్టమొదట అంటే 1801 ప్రాంతంలోనే తెర్నేకల్లు గ్రామంలో ముత్తుకూరు గౌడప్ప ఆధ్వర్యంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపారని చరిత్రలో రాయలసీమ నుండి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశంలోనే మొట్టమొదటి తిరుగుబాటు తెర్నేకంటి ముట్టడి ఉద్యమం కావచ్చునని పద్దెదురోజుల పాటు పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు ముత్తుకూరు గౌడప్పను బ్రిటిష్ వారు ఉరి తీసి ఊరవాకిలికి వేలాడతీయగా ఉద్యమంలో పనిచేసిన వందలాదిమందిని అంతమొందించి గ్రామంలోని కుక్కల బావిలో వేశారని చరిత్ర చెబుతుందని అలాంటి చరిత్రను కనుమరుగు చేయవద్దన్నారు అలాగే కర్నూలు వేదికగా అఖరు నవాబు అయిన రసూల్ ఖాన్ 1839 కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఆ పోరాటంలోనే బంధింపబడి విషప్రయోగం వల్ల మరణించిన వీరుడని అన్నారు వారి చరిత్రను మరవకుండా ముత్తుకూరు గౌడప్ప,గులాం రసూల్ ఖాన్ ల విగ్రహాలను నగరంలో నూతనంగా నిర్మిస్తున్న బిర్లా కాంపౌండ్ కూడలిలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరు అభిమానుల ప్రత్యేక పూజలు



నరసాపురం, ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా రెండవరోజు గురువారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలోని మదనగోపాల స్వామి ఆలయంలో అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు పాల్గొని అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల మోకాలి నొప్పితో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న చిరంజీవి త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానుల ఆరాధ్యదైవం చిరంజీవని అన్నారు. చిరంజీవి మంచి సినిమా తీస్తే అభిమానులు సంబరాలు చేసుకుంటారని ఆయనకు ఏదైనా ఇబ్బంది కలిగితే వారికే కలిగినట్లు అభిమానులు బాధపడిపోతుంటారని అటువంటి అభిమానులను సొంతం చేసుకున్న మెగాస్టార్ చిరంజీవి ధన్యజీవని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అభిమానులను ఎప్పుడూ అలరించాలని భగవంతుడు ఆశక్తిని ఆయనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కోపల్లి శ్రీనివాస్, గ్రంధి శ్రీనివాస్, పైడికొండల కృష్ణ, చల్లా హేమ, కర్రా శ్రీను, చెన్నంచెట్టి నాగు, కొప్పిరెడ్డి హరి, కర్రా సూరిబాబు, మేకల కుమార్, మద్దుల శ్రీను, మద్దుల సతీశ్, వడ్డీ నాని, నక్క శ్రీను, విస్స నాగబాబు, కర్రా జన్ ప్రసాద్, జడ్డు సత్తిబాబు, పోలిశెట్టి బాబీ, కర్రా సూర్య తేజ, పోలిశెట్టి నాగ సురేష్, కేసరి రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డి యస్ యఫ్ ఆధ్వర్యంలో హాస్టల్లో నెలకొన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని నూతన కమిటీ ఏర్పాటు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :డి యస్ యఫ్ ,నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రెస్ మీట్ ను ఉద్దేశించి డి యస్ యఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ..... హాస్టల్లో నెలకొన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మిగనూరు సమీపంలో ప్రెస్ మీట్ నిర్వహించి అలాగే నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేస్తూ డిఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు వీరేంద్ర కార్యదర్శి వీర ప్రతాప్ డి యస్ యఫ్ ఆధ్వర్యంలో నూతన నాయకత్వం ఏర్పాటు చేయడం జరిగింది.... వారు మాట్లాడుతూ... ఇకనుంచి డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పై పోరాటం చేస్తాము ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చెయ్యాలి అదే విదంగా రాయలసీమ యూనియర్సిటి కి 100 కోట్లు నిధులు కేటాయించి అదే విదంగా గ్రామాల విద్యార్థులు కు సరైన సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

## ఐటీ అంటే చంద్రబాబు..చంద్రబాబు అంటే ఐటి

**శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట ఆగస్టు 17 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ఏడవ వార్డు నందు భవిష్యత్తు గ్యారెంటీ కా ర్యక్రమంలో ఇంటింటికీ వెళుతున్న తాతయ్య వి ద్యా ర్థులతో మాట్లాడుతూన్న సమ యం లో వారు వాళ్ల బాధను ఆయన దృష్టికి తీసుకువచ్చారు,గతంలో 2014లో తెలుగుదేశం గవర్నమెంట్ ఉన్న ప్పుడు చం ద్రబాబు నాయుడు విశాఖను ఐటీ హబ్ గా ప్రకటించి ఐటీ కంపెనీలు తీసుకువచ్చారు. ఈ వై సీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చినాక ఐటీ కంపె నీలు అన్నీ వెళ్లిపోయాయి. ఇప్పుడు ఆంధ్ర ప్రాంత ఐటీ నిపుణు లు అంతా ఇతర రాష్ట్రాలు హైదరా బాద్, బెంగళూరు వెళ్లి జాబ్ చేయవలసి వస్తుంది. ఆ రాష్ట్రాలలో ఉన్న ఐటీ నిపునులు వారి రాష్ట్రాలలోనే ఉద్యోగాలు చేస్తుంటే మన రాష్ట్రంలో ఉన్న ఐటీ నిపు ణులు ఇతర రాష్ట్రాలు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారు అక్కడికి వెళ్లి అనేక అవమానాలు, అనేక ఇబ్బందులకు గురికా వ లసి వస్తుంది. సొంత రాష్ట్రంలో కం పెనీలు వస్తే బా గుంటుందని వారు కోరుకున్నారు,ఈ సందర్భంగా తా తయ్య మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే లోకేష్ బా బు ఆధ్వర్యంలో మళ్లీ పూర్వ వైభవం వస్తుంది ఐటీ కంపెనీలు మొత్తం కూడా వైజాగ్, అమరావతి, తిరు పతి ఈ మూడు ప్రాంతాలలో విస్తారంగా ఏర్పాటు చే స్తారు అప్పుడు ఈ రాష్ట్రంలోని ఐటి నిపునులందరూ ఈ రాష్ట్రం లోనే ఉద్యోగాలు చేసే అవకాశం క ల్పిస్తాం అని తాతయ్య యువతకు బరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో మేక వెంకటేశ్వర్లు, యామర్తి బోస్ యాదవ్, పేరం సైదేశ్వర రావు, గెల్ల వైకుంతేశ్వరరావు, కటికల అనిల్, గడ్డం రాంబాబు, కొత్త నాగరాజు, సుం కర వెం కటేశ్వరా చారి, చిలుకూరి వెంకటేశ్వర్లు, మొగిలి శ్రీనివాసరావు,తోట నాగేశ్వరరావు, రచ్చ శ్రీను,బొబ్బిళ్ళ పాటి ప్రసాద్, షేక్ మౌలాలి అంబోజి పుల్లారావు తది తరులు పాల్గొన్నారు.

## శంకర్ కంటి ఆసుపత్రి సేవలు స్ఫూర్తిదాయకం




చీరాల, ఆగష్టు 17, ప్రజాపాలన : శంకర కంటి ఆసుపత్రి వైద్య సేవలు స్ఫూర్తిదాయకమని, జ్యోతిర్మయి దేవాంగ సమితి, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ వారు, సంయుక్తంగా అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని, పలువురు వక్తలు అన్నారు. చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ పరిధిలోని, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్, జ్యోతిర్మయి దేవాంగ సమితి వారి సంయుక్త సహకారంతో, ఏర్పాటు చేసిన శంకర విజన్ సెంటర్ విజయవంతంగా, మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వార్షికోత్స వ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకర్ కంటి ఆసుపత్రి గుంటూరు హెడ్ మాధవి మాట్లాడుతూ, నేటికీ ఈ విజన్ సెంటర్ ద్వారా, 2900 మందికి కంటి వైద్య సేవలను, 480 మందికి కంటి ఆపరేషన్లను ఉచితంగా అందించేందుకు, నిర్వాహకులు అందించిన చేయూత ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్, జ్యోతిర్మయి దేవాంగ సమితి ప్రతినిధులు, ఆయా రంగాల ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవాలి



నరసాపురం, ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి) : యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆదికేశవ ఎంబెరుమన్నారు స్వామి దేవాలయంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ ఛైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మానవజాతి మనుగడకు పచ్చనిచెట్లే ఆధారమని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రకృతిలో ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. ప్రకృతి తల్లితో సమానమని ప్రకృతిని సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడడంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వనితా క్లబ్ సభ్యులు తులసి, కొబ్బరి, మామిడి తదితర పూలు, పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ ప్రెసిడెంట్ పుప్పాల ఉమా మహేశ్వరి, సెక్రటరీ బండి నాగవెంకట స్వర్ణలత, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల ఉషాకమల, జాయింట్ సెక్రెటరీ తోట భారతి, పుప్పాల శశికళ, మల్లంపల్లి పద్మావతి, కంచర్ల పుష్ప, గంటా వెంకటరమణ, తోట అరుణ, నాగమణి, సరస్వతి, తోటమాలి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ విక్రమ్ వర్సెస్ రజిని జైలర్..!






కమల్ హాసన్ విక్రమ్ సినిమా లాస్ట్ ఇయర్ వచ్చిన బ్లాక్ బస్టర్ సినిమాల్లో ఒకటి మాత్రమే కాదు కోలీవుడ్ లో వచ్చిన క్లాసిక్ సినిమాల్లో కూడా ఒకటని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. లోకేష్ కనగరాజ్ బ్రిలియంట్ డైరెక్షన్ ఏంటి అన్నది విక్రమ్ తో చూపించాడు. అంతకుముందు ఖైదీ, మాస్టర్ సినిమాలు చేసిన లోకేష్ కమల్ తో విక్రమ్ ని చాలా పద్ధతిగా తెరకెక్కించాడు. తమిళ సినిమా అనే కాదు సినిమాను ఇష్టపడే ప్రతి ప్రేక్షకుడు కూడా విక్రమ్ సినిమాను తన సూపర్ హిట్ సినిమాల లిస్ట్ లో చేర్చారు. అలా విక్రమ్ తో తన మార్క్ సెట్ చేసుకున్నాడు లోకేష్. ఇక ఆ సినిమా కలెక్ట్ చేసిన వసూళ్ల గురించి ఎంత చెప్పినా తక్కువే. కమల్ ఫ్యాన్స్ ఆకలి తీర్చేలా.. సరైన హిట్ పడితే కమల్ హాసన్ బాక్సాఫీస్ రేంజ్ ఏంటన్నది విక్రమ్ చూపించింది. అయితే లేటెస్ట్ గా వచ్చిన సూపర్ స్టార్ రజినీకాంత్ జైలర్ కూడా వసూళ్లతో అదరగొట్టేస్తుంది. రజినికి కూడా జైలర్ ఒక సూపర్ కమ్ బ్యాక్ మూవీ అని చెప్పొచ్చు. అయితే కమర్షియల్ గా విక్రమ్ కలెక్షన్స్ ని జైలర్ దాటేసిందని తెలుస్తున్నా విక్రమ్ తో పోలిస్తే జైలర్ చాలా వెనుక ఉంటుందని చెప్పొచ్చు. జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ కూడా తన మార్క్ డైరెక్షన్ తో సూపర్ స్టార్ ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా సినిమా చేశాడు. అయితే జైలర్ సినిమా రొటీన్ రెగ్యులర్ కథ.. ఫస్ట్ హాఫ్ బాగున్నా సెకండ్ హాఫ్ ఆశించిన స్థాయిలో లేదు. రజినికి ఉన్న ఫ్యాన్ బేస్ మీద సినిమా ఇలా కలెక్షన్స్ రాబడుతుంది కానీ విక్రం తో పోల్చేంత సబ్జెక్ట్ కానీ ఆ సినిమా సరసన నిలిచే కంటెంట్ కానీ జైలర్ లో లేదని స్పష్టంగా తెలుస్తుంది. విక్రమ్ అలా కాదు.. కమల్ పర్ఫార్మెన్స్, లోకేష్ డిటైల్డ్ నెస్, అనిరుద్ మ్యూజిక్ ఇలా ప్రతి యాస్పెక్ట్ లో విక్రమ్ నెక్స్ట్ లెవెల్ అనిపించుకుంది. కలెక్షన్స్ వైజ్ విక్రమ్ ని జైలర్ దాటేసినా ప్రేక్షకులు మాత్రం విక్రం రేంజ్ వేరే అంటున్నారు. కమల్ కి విక్రమ్ లానే రజినికి జైలర్ అని కోలీవుడ్ ఫ్యాన్స్ చెప్పుకోవడంలో తప్పేమి లేదు.

కానీ జైలర్ వర్సెన్ విక్రమ్ అని అంటే మాత్రం కచ్చితంగా అందులో విక్రమ్ మాత్రమే విన్నర్ అని చెప్పొచ్చు. ఈ కలెక్షన్స్ లెక్కల కన్నా ప్రేక్షకుడు ఎంజాయ్ చేసిన దాన్ని కొలవడం జరిగితే జైలర్ కి యావరేజ్ మార్కులు వస్తే విక్రం కి 100కి 100 వస్తాయి. సో విక్రమ్, జైలర్ రెండు సూపర్ హిట్ అయినందుకు ఫ్యాన్స్ సంతోషపడటంలో తప్పులేదు కానీ ఆ రెండు సినిమాల్లో ఏది హిట్టు ఏది బ్లాక్ బస్టర్ అని కాలిక్యులేషన్ చేయడం అంత టైం వేస్ట్ పని మరోటి లేదని చెప్పొచ్చు.

## ఓటిటిలో మరో భాషలో "హిడింబ" రిలీజ్!




రీసెంట్ మన టాలీవుడ్ దగ్గర రిలీజ్ కి వచ్చి సాలిడ్ థ్రిల్ ని కలుగజేసిన లేటెస్ట్ చిత్రం "హిడింబ". యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు హీరోగా నందిత శ్వేతా హీరోయిన్ గా దర్శకుడు అనీల్ కన్నెగంటి తెరకెక్కించిన ఈ చిత్రం ఓ డిఫరెంట్ థ్రిల్లర్ గా అందులోని ఓ యూనిక్ పాయింట్ తో అయితే రావడం టాలీవుడ్ నుంచి ఓ బెస్ట్ థ్రిల్లర్స్ లో ఒకటిగా నిలిచింది. ఇక ఈ చిత్రం అయితే థియేట్రికల్ రన్ తర్వాత అయితే మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఆహా లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కి రాగా ఇక్కడ కూడా భారీ హిట్ గా ఈ చిత్రం నిలిచింది. అయితే లేటెస్ట్ గా ఈ చిత్రం ఇపుడు ఆహా తమిళ్ వెర్షన్ లో కూడా స్ట్రీమింగ్ కి వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఇక ఈ చిత్రాన్ని అయితే ఆహా తమిళ్ లో ఈ ఆగస్ట్ 12 నుంచి అయితే స్ట్రీమింగ్ కి తీసుకురావడానికి మేకర్స్ ఫిక్స్ చేశారు. సో ఈ సాలిడ్ థ్రిల్లర్ ఇప్పుడు తమిళ్ ఆడియెన్స్ ని కూడా అలరించనుంది అని చెప్పాలి.

## 1000 కోట్లు టార్గెట్ గా 'సలార్'.. 'జవాన్'!




ఒక్క హిట్ తో బాలీవుడ్ పై విమర్శలన్నింటిని 'పఠాన్' తుడిచిపెట్టిన సంగతి తెలిసిందే. కోవిడ్ తర్వాత తీవ్ర విమర్శలపాలై విజయం కోసం వెంపర్లాడుతోన్న సమయంలో 'పఠాన్' 1000 కోట్ల గ్రాస్ వసూళ్లతో విమర్శల న్నింటికి చెక్ పెట్టింది. ఈ ఏడాది 1000 కోట్లు వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగానూ నిలిచింది. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' ఆ వసూళ్లని బ్రేక్ చేస్తుందని అంచనాలు క్రియేట్ అయినా..అది బాక్సాఫీస్ వద్ద విఫలమైన సంగతి తెలిసిందే. 400 కోట్ల వసూళ్లతోనే సరిపెట్టు కోవాల్సి వచ్చింది. దీంతో ఈ ఏడాది 'పఠాన్' వసూళ్లే ఇప్పటివరకూ అత్యధికంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'పఠాన్' ని కొట్టే సినిమాల జాబితాలో ప్రధానంగా ఓ తెలుగు సినిమా- ఓ హిందీ సినిమా కనిపిస్తుంది. అందులో ఒకటి షారుక్ నటిస్తోన్న 'జవాన్' కావడం విశేషం. అట్లీ దర్శకత్వం వహిస్తోనన సినిమా పై భారీ అంచనాలున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అంచనాలు పతాక స్థాయికి చేర్చాయి. వచ్చే నెలలో సినిమా రిలీజ్ అవ్వడంతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అమెరికా.. జర్మనీ, మిడిల్ ఈస్ట్ మరియు వంటి ప్రాంతాల్లో బుకింగ్స్ జోరుగా కనిపించే ఛాన్స్ ఉంది. మౌత్ టాక్ బాగుంటే తమిళం-తెలుగు వెర్షన్లు ఈ సినిమాను ఆదరించే అవకాశం ఉంది. అట్లీకి ఇంతవరకూ వైఫల్యం లేదు. చేసిన సినిమా ప్రతీది హిట్ ఖాతాలో పడ్డదే. దీంతో సినిమాకి హిట్ టాక్ వస్తే 1000 కోట్ల మార్క్ ని సునాయాసంగా దాటుందని ట్రేడ్ అంచనా వేస్తోంది. సినిమాలో అవేవి ఉండవట అలాగే మరో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'సలార్' కూడా భారీ అంచనాల మధ్య వచ్చే నెలలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ప్రచార చిత్రాలు భారీ హైప్ తీసుకొచ్చాయి. 'కేజీఎఫ్-2' తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో పాన్ ఇండియా వైడ్ కాక మామూలుగా లేదు. ప్రభాస్ పరాజయాల లెక్కలన్నింటిని సలార్ సరి చేస్తుందని అంచనాలున్నాయి. టాక్ బాగుంటే 'సలార్' 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధిస్తుందని గెస్సింగ్ వస్తున్నాయి. ఇక విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లియో' పై కూడా భారీ అంచనాలున్నాయి. విజయ్ కి పాన్ ఇండియా మార్కెట్ లేనప్పిటికీ 'విక్రమ్' తో ఫేమస్ అయిన లోకేష్ బ్రాండ్ తో మంచి టాక్ తెచ్చుకుంటే భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి.

## విజయ్ ని ఫాలో అవుతున్న విశ్వక్ సేన్.?



మన టాలీవుడ్ లో మెయిన్ గా యూత్ ని అట్రాక్ట్ చేస్తున్న యంగ్ హీరోస్ లో అయితే రౌడీ హీరో విజయ్ దేవర కొండా అలాగే మరో యంగ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లు కూడా ఒకరు. అయితే ఈ ఇద్దరు కూడా తమ ఫిల్మోగ్రఫీతో మంచి క్రేజ్ ని సంపాదించుకోగా ఇద్దరి నడుమ కొన్ని పోలికలు కూడా ఉంటాయని చాలామంది అంటారు. అయితే లేటెస్ట్ గా కూడా ఓ ఇంట్రెస్టింగ్ అంశంలో కూడా ఇద్దరిపై టాపిక్ నడుస్తుంది. లేటెస్ట్ గానే విజయ్ తన "ఖుషి" సినిమా మ్యూజికల్ కాన్సెర్ట్ కి గాను హీరోయిన్ సమంతతో లైవ్ పెర్ఫామెన్స్ ఇవ్వగా అది ఎంతగా వైరల్ అయ్యిందో తెలిసిందే. ఇక సరిగ్గా దీని తర్వాత విశ్వక్ సేన్ కూడా హీరోయిన్ నేహాల్ శెట్టి తో కూడా ఓ ప్రమోషనల్ పెర్ఫామెన్స్ లా ఓ స్టేజ్ పెర్ఫామెన్స్ ఇవ్వగా ఇది మళ్ళీ విజయ్ దేవరకొండ ని విశ్వక్ ఫాలో అవుతున్నాడని ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీనితో వారి ఫ్యాన్స్ లో ఈ రెండు ఇన్సిడెంట్స్ కోసం చర్చగా మారాయి.

## గదర్ 2" సెన్సేషన్..డే 6 కూడా రికార్డు వసూళ్లు.!




లేటెస్ట్ గా బాలీవుడ్ సినిమా దగ్గర భారీ వసూళ్లతో డూమ్ లేపుతున్న నయా చిత్రం "గదర్ 2". దర్శకుడు అనిల్ శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సన్నీ డియోల్ హీరోగా నటించగా అమీషా పటేల్ అయితే హీరోయిన్ గా నటించింది. మరి ఈ చిత్రం దాదాపు రెండు దశాబ్దాల తర్వాత సీక్వెల్ తో వచ్చినప్పటికీ ట్రేడ్ వర్గాలు షాక్ అయ్యేలా ఓపెనింగ్స్ ని ఈ చిత్రం అందుకుంది. అంతే కాకుండా నార్త్ లో అయితే సీక్వెల్స్ లో ఓ బెంచ్ మార్క్ వసూళ్లు కొల్లగొడుతుండగా లేటెస్ట్ గా కూడా భారీ మార్క్ 200 కోట్ల మార్క్ ని కూడా క్రాస్ చేసి అదరగొట్టింది. ఇక ఈ చిత్రం అయితే లేటెస్ట్ గా ఆరవ రోజు కూడా సూపర్ స్టాండర్డ్ వసూళు రాబట్టినట్టుగా తెలుస్తుంది. మరి డే 6 అయితే ఈ చిత్రం 32.37 కోట్ల గ్రాస్ ని అందుకోగా 6 రోజుల్లో ఈ చిత్రం మొత్తం 261.35 కోట్ల గ్రాస్ ని ఇప్పటివరకు అయితే రాబట్టింది. అలాగే వరుసగా ఆరు రోజులు పాటు 30 కోట్లకి పైగా వసూళ్లు అయితే అందుకున్న అతి కొద్ది చిత్రాల్లో ఒకటిగా "గదర్ 2" నిలిచింది.

## సృష్టికర్త కొంప ముంచిన రోల్ అది!



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ 'రంగమార్తాండ' తో విమర్శకుల ప్రశంసలందుకున్నా! దర్శకుడిగామాత్రం బిజీ కాలేదు. ఆ సినిమా విజయంతో వంశీ ఈజ్ బ్యాక్ అనిపించినా ఇంతవరకూ కొత్త సినిమా ప్రకటిం చలేదు. వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతోన్న సమయంలో 'రంగమార్తాండ' రూపంలో ఊరట దక్కింది. కానీ ఈ సీనియర్ ని నుంచి మాత్రం స్వీట్ న్యూస్ ఇంకా రాలేదు. ఇక కృష్ణవంశీ తెరకెక్కించిన 'ఖడ్గం' అప్పట్లో ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. దర్శకుడిగా ఆయన స్థాయిని పెంచిన చిత్రమది. విజయంతో పాటు ఓసెక్షన్ లో విమర్శలు కూడా తీసుకొచ్చింది. సినిమాలో పృధ్వీరాజ్ రోల్ బాలయ్యని ఉద్దేశించి పెట్టారని అప్పట్లో బాగా ప్రచారంలోకి వచ్చింది. దీనిపై బాలయ్య అభిమానులు సీరియస్ అయ్యారు. తాజాగా ఈ అంశాలన్నింటిపై ఓ ఇంటర్వ్యూలో కృష్ణ వంశీ క్లియర్ చేసారు. ఆ పాత్ర ఎవర్నీ ఉద్దేశించి చేసింది కాదు. ఆ పాత్ర వల్ల నేనే నష్టపోయాను. బాలయ్య లా డైలాగులు ఏ హీరో చెప్పగలడు? కానీ అజ్ఞానం..అమాయకత్వం తో సృష్టించిన పృధ్వీ పాత్ర తో నాపై చాలా మంది పగబట్టారు. ఇప్పుడవన్నీ మర్చిపోయారు. అంతా బాగానే ఉంది. దర్శకుల్లో వర్మతో పాటు బాపు.. రాఘవేంద్రరావు కూడా స్ఫూర్తి. వాళ్ల సినిమాల ప్రభావం నాపై ఉంటుంది' ' అన్నారు. అలాగే ఇండస్ట్రీలో కృష్ణ వంశీ కూడా వర్మ స్కూల్ నుంచి వచ్చిన వారు అన్న సంగతి తెలిసిందే. ఆయన వద్ద అసిస్టెంట్ గా పనిచేసి దర్శకుడైన వాళ్లలో వంశీ ఒకరు. వర్మ కూడా వంశీకి మంచి ప్రాధాన్యత ఇస్తారు. పూరికంటే ముందు వంశీ ప్రియ శిష్యుడిగా మెలిగే వారు అంటారు. ఇలా ఇండస్ట్రీలో ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన కృష్ణ వంశీ ఇప్పుడు సినిమాల జోరు బాగా తగ్గింది. అప్పట్లో బాలయ్యకి 'రైతు' కథ చెప్పిన సంగతి తెలిసిందే. బాలయ్య కూడా ఒకే చెప్పారు. కానీ కీలకమైన పాత్రకు అమితాబచ్చన్ నో చెప్పడంతో ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. దీంతో బాలయ్య వేర్వేరు సినిమాలో బిజీ అయి రైతుని పెద్దగా పట్టించుకోలేదు.

మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.